


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 147 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు ఆదివారం 1 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :147 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SUN 1 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



### విశాఖలో చంద్రబాబు కుటుంబం

## రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

- అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్
- జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ
- చంద్రబాబు, లోకేష్ పాలనను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారని విమర్శ
- బీసీ మహిళా మేయర్‌ను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం

మిగతా2లో




# అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..

## అద్దాలు, కారు ధ్వంసం.. టీడీపీ శ్రేణుల దాడి

- అంబటి ఇంటిని ముట్టడించిన టీడీపీ శ్రేణులు... చేతులు జోడించి క్షమాపణ చెప్పాలన్న ఎమ్మెల్యే గల్లా మాధవి
- ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యల కలకలం
- అంబటి రాంబాబు నివాసాన్ని ముట్టడించిన టీడీపీ శ్రేణులు
- చేతులు జోడించి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్
- అంబటి ఇంటిపై రాళ్లు, కోడిగుడ్ల దాడి.. కారు ధ్వంసం
- ఆయన్ను అరెస్ట్ చేయాలంటూ మహిళా కార్యకర్తల ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అంబటి బహిరంగంగా, రెండు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్ చేశారు. ఆమె నేతృత్వంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలు, మహిళలు గుంటూరు నవభారత్ నగర్‌లోని అంబటి నివాసాన్ని ముట్టడించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.గల్లా మాధవి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు అంబటి నివాసం వద్దకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయనకు

మిగతా2లో

### సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అసభ్య వ్యాఖ్యలు

- గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు
- లడ్డూ నెయ్యి కల్తీ ఫ్లెక్సీపై మొదలైన వివాదం
- గోరంట్లలో అంబటిని అడ్డుకున్న టీడీపీ శ్రేణులు
- అంబటి వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమన్న మంత్రి పార్థసారథి



## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- వ్యోమగాముల భద్రత దృష్ట్యా మానవరహిత రాకెట్ల ప్రయోగం
- మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడి
- రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్న ఇస్రో ఛైర్మన్

తొలి మానవరహిత అంతరిక్ష ప్రయాణ మిషన్ 'గగన్‌యాన్'కు సిద్ధమవుతున్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన

మిగతా2లో



## భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

### అమెరికా రిటైర్డ్ అధికారి కీలక వ్యాఖ్యలు

- సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని వ్యాఖ్య
- 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖత్వపు మనస్తత్వానికి నిదర్శనమని ఆగ్రహం

## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర



- ఏపీలో ఇ-సైకిళ్లపై రూ.10 వేల రాయితీ ప్రకటించిన ప్రభుత్వం
- 24 గంటల్లో 5,555 సైకిళ్లు పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు
- కుప్పంలో 3 కిలోమీటర్లు ఇ-సైకిల్ నడిపిన సీఎం చంద్రబాబు
- రూ.35 వేల సైకిల్‌ను రూ.25 వేలకే పొందే అవకాశం
- ఇ-మోటరాడ్ సంస్థతో ఒప్పందం.. కుప్పంలోనే అసెంబ్లింగ్

మిగతా2లో

## బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

### 10 మంది సైనికులతో సహా 37 మంది ఉగ్రవాదులు మృతి..



**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్లో శనివారం వేర్పాటు వాదులు ఒక్కసారిగా రెచ్చిపోయారు. పలు జిల్లాల్లో ప్లాన్ ప్రకారం జరిపిన ఈ దాడుల్లో 10 మంది పాకిస్థాన్ భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, ఎదురుకాల్పుల్లో 37 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.ఏం జరిగిందంటే...బలూచ్ లిబరేషన్ ఆర్మీ (దీూూ) అనే నిషేధిత సంస్థ ఈ దాడులు జరిపింది. దీనిని 'ఆపరేషన్ హెరోఫ్' లో రెండో దశగా

మిగతా2లో




## ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

- కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- బెగ్గిపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ
- లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు విచారణ
- పథకాల అమలు తీరుపై స్వయంగా ఆరా తీసిన ముఖ్యమంత్రి
- ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందజేత

మిగతా2లో

## కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

- టీటీడీ నెయ్యి కల్తీకి వైసీపీ ప్రభుత్వమే కారణమన్న పయ్యావుల
- 2022లోనే కల్తీపై సీఎఫ్‌టీఆర్‌ఐ నివేదిక ఇచ్చినా తొక్కిపెట్టారని ఆరోపణ
- నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ రిపోర్ట్ నిర్ధారించిందని వెల్లడి
- దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కల్తీ వ్యవహారానికి పునాది వేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు.

మిగతా2లో



# ఎడిటర్ వ్యూ

## సాహితీ వటవృక్షం జువ్వాడి గౌతమరావు

ఆయన ఒక సాహితీ వటవృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పీ.వి. నరసింహారావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీవేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్‌లో సాహితీ సౌరభాలు గుబాలించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీవేత్తనే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1 న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్‌లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్ఎల్బీ పట్టా పుచ్చుకున్నాడు. పీవీ నరసింహారావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచుకొన్నాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలంతోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. 'కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి. నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి.నారాయణరెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానంతోను గడిపాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్యపీఠం ఆయనకు అంకితం చేసింది.

# అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..

వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆగ్రహంతో ఉన్న కొందరు కార్యకర్తలు అంబటి ఇంటిపై రాళ్లు రువ్వగా, మరికొందరు ఇంటి బయటన ఉన్న కారును ధ్వంసం చేశారు. టీడీపీ కార్యకర్తల దాడుల్లో ఇంటి కిటికీ అద్దాలు, పూలకుండీలు పగిలిపోయాయి. టీడీపీ మహిళా కార్యకర్తలు చీపురు కట్టలతో నిరసన తెలుపుతూ, అంబటి నివాసంపై కోడిగుడ్లు విసిరారు.ః

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తిని ఇంతటి అసభ్యకరంగా దూషించడం హేయమైన చర్య. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ప్రజలందరి ముందు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు.మహిళా కార్యకర్తలు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు మాకు దైవంతో సమానం. గతంలో ఆయన

కుటుంబసభ్యులను దూషించినప్పుడు సంయమనం పాటించాం. కానీ ఈసారి సహించేది లేదు. అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చేయాలి, లేదంటే మాకు అప్పగించాలి" అంటూ వారు పోలీసులను డిమాండ్ చేశారు. ఈ ఆందోళనతో అంబటి నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబంపై వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలో సుమారు రూ.5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికార దుర్వినియోగంతో కబ్జా చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు హలో ఇండియాడ ఇది ఒక వేక్–అప్ కాల్" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు కుటుంబం సాగిస్తున్న భూ దోపిడీని దేశం గమనించాలని కోరారు.రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూమిని చంద్రబాబు తన కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు అక్రమంగా కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన ఈ భూములను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా బహుమానంగా ఇచ్చిందని ధ్వజమెత్తారు. నారా లోకేశ్ కు ఎలాంటి అధికార పరిధి లేకపోయినా, విద్యాశాఖ ద్వారా ఒక మెమో జారీ చేయించి తన తోడల్లుడికి భూములు కేటాయించేలా చక్రం తిప్పారని జగన్ మండిపడ్డారు. ఇది చంద్రబాబు కుటుంబ కుట్రలో భాగమేనని విమర్శించారు.

ఈ భూ కేటాయింపు తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి చంద్రబాబు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడ్డారని జగన్ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సభ్యులను భయపెట్టి ఏకపక్షంగా ఆమోదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్పొరేటర్లపై భౌతిక దాడులు చేసి, బలవంతంగా బయటకు పంపించారని, ఈ దాడుల్లో పలువురు గాయపడినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని తెలిపారు. ఈ భూ దోపిడీని అమలు చేయడం కోసమే బీసీ యాదవ వర్గానికి చెందిన వైసీపీ మహిళా మేయర్‌ను తొలగించారని, కార్పొరేటర్లను కోట్లతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేశారని ఆరోపించారు.చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయని, వారి కుటుంబ ఆస్తులు మాత్రం పెరుగుతాయని, ఇది ఒక పరిపాటిగా మారిపోయిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు, లోకేశ్ తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అసభ్య వ్యాఖ్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర అసభ్య పదజాలంతో దూషణలకు దిగిన మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు శనివారం జిల్లా ఎస్పీకి అధికారికంగా ఫిర్యాదు చేశారు. అంబటిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.వివరాల్లోకి వెళితే.. గుంటూరు జిల్లా గోరంట్లలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ అయిందంటూ 'మహాపాపం' పేరుతో టీడీపీ నేతలు ఇటీవల ఒక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని, లేదంటే తామే తొలగిస్తామని అంబటి రాంబాబు హెచ్చరించారు. చెప్పినట్టుగానే శనివారం ఉదయం గోరంట్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, ఆ తర్వాత ఫ్లెక్సీ వద్దకు వెళ్లేందుకు ఆయన సిద్ధమయ్యారు.ఈ విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు భారీగా ఫ్లెక్సీ వద్దకు చేరుకున్నాయి. ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉండటంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఫ్లెక్సీ వద్దకు రావద్దని అంబటికి సూచించారు. అయితే, ఆలయం నుంచి తిరుగు ప్రయాణమైన అంబటిని టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఆయన కారు దిగేందుకు ప్రయత్నించగా పోలీసులు నివారించారు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి లోనైన అంబటి రాంబాబు.. ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి అత్యంత దారుణమైన భాషలో దూషించారు.

పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు అంబటిని అక్కడి నుంచి పంపించివేశారు. ఈ ఘటన అనంతరం గుంటూరులోని ఆయన నివాసం వద్ద కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అంబటి వ్యాఖ్యలను 'అత్యంత దుర్మార్గం' అని మంత్రి కొల్లు రవీంద్ర, పార్థసారథి వంటి వారు తీవ్రంగా ఖండించారు. ఒక మాజీ మంత్రి అయి ఉండి, ముఖ్యమంత్రిపై ఇంతటి అనుచిత భాషను ఉపయోగించడం ఏమిటని టీడీపీ నేతలు మండిపడుతున్నారు.

## భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

భారతదేశం తన సొంత ప్రయోజనాలను కాదని, అమెరికా చెప్పే ప్రతిదానికి తలాడించదని యూఎస్ రిటైర్డ్ ఆర్మీ కల్నల్, రక్షణ రంగ నిపుణుడు డగ్లస్ మాక్‌గ్రెగర్ అన్నారు. సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని అన్నారు. రష్యాతో వ్యాపారం చేస్తోందన్న కారణంతో భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖ మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.కొంతకాలంగా అమెరికా, భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలపై డగ్లస్ స్పందిస్తూ, అమెరికా ఎప్పుడూ కూడా ప్రపంచ దేశాలు తమకు అనుకూలంగా ఉండాలని కోరుకుంటుందని, లేదంటే వ్యతిరేకంగా ఉన్నాయని భావిస్తుందని అన్నారు. అమెరికా చెప్పే ప్రతి అంశంతో లేదా అమెరికా చేసే ప్రతి దానితో భారత్ ఎప్పుడూ ఏకీభవించాలని చూడవద్దని అన్నారు.దశాబ్దాలుగా భారత్, రష్యా మిత్ర దేశాలుగా కొనసాగుతున్నాయని, ఇప్పుడు వాటిని కలిసి వ్యాపారం చేయవద్దంటే అవి అమెరికాను వ్యతిరేకించే అవకాశం ఉందని అన్నారు. "మీరు రష్యాతో వ్యాపారం చేస్తే కనుక మేం మీకు వ్యతిరేకం" అనేది మూర్ఖత్వమని అన్నారు. మలేసియా వంటి దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం తమ ముఖ్య విధానాల విషయంలో కూడా రాజీపడాల్సి వచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాలపై బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టారీతిన సుంకాలు విధిస్తే అది అమెరికాకే నష్టమని అన్నారు.

## ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం.. తొలి మహిళగా చరిత్ర

రాజ్యసభ ఎంపీ సునేత్రా పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలో ఆ పదవి వరించిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. ముంబైలోని లోక్‌భవన్‌లో, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సమక్షంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమెతో ప్రమాణం చేయించారు.

సునేత్రా పవార్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం లోక్ భవన్‌లో 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ నినాదాలు ప్రతిధ్వనించాయి. సునేత్రా పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అజిత్ పవార్ దార్శనికతను సునేత్రా నెరవేరుస్తారని ఆయన ఆకాంక్షించారు.

"మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన, ఈ బాధ్యతను చేపట్టిన మొదటి మహిళ సునేత్రా పవార్ జీకి శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆమె అవిశ్రాంతంగా పనిచేస్తారని మరియు దివంగత అజిత్‌దాదా పవార్ దార్శనికతను నెరవేరుస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో చేసిన పోస్టులో పేర్కొన్నారు.

కాగా, ఇటీవల బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందారు. దీనితో ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆయన భార్య సునేత్రా పవార్‌ను ఎన్సీపీ వర్గాలు ఎన్నుకున్నాయి. దీంతో ఆమె ఈ రోజు ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. శనివారం ఆయన

బెగ్గిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించారు.గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలను విచారించి, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందించారు.

మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందజేసి వారికి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రే నేరుగా తమ ఇంటికి వచ్చి పింఛను అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంలో భాగంగా సీఎం ఈ కార్యక్రమం చేపట్టారు.

## బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

- మొదటి పేజి తరువాయి

చెప్పుకుంటున్నారు. ఉగ్రవాదులు ఒకే సమయంలో వేర్వేరు నగరాల్లో ఉన్న సైనిక శిబిరాలు, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేశారు.

సోషల్ మీడియాలో వచ్చిన వీడియోల ప్రకారం.. ఉగ్రవాదులు జనావాసాల్లోకి చొరబడి వాహనాలకు నిప్పంటించారు. రైఫిళ్లు పట్టుకుని రోడ్ల మీద తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. క్వెట్టా, గ్వాదర్, నుష్కి వంటి నగరాల్లో కాల్పులు, పేలుళ్లు జరిపారు.

దింతో ప్రాంతీయ రాజధాని అయిన క్వెట్టాలో పరిస్థితి చాలా దారుణంగా మారింది. బాంబు పేలుళ్లు, కాల్పులు ఆగకపోవడంతో అధికారులు ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. సరియాబ్ రోడ్డులో ఓ పోలీసు వాహనంపై దాడి చేసి ఇద్దరు అధికారులను చంపడమే కాకుండా, వాహనాన్ని తగలబెట్టారు. సైన్యం, ఇంటెలిజెన్స్ ఆఫీసులపై ఆత్మాహుతి దాడులు చేశామని, కొన్ని చోట్ల సైనిక శిబిరాల్లోకి కూడా చొరబడ్డామని దీూూ ప్రకటించుకుంది. పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ ఘటనలను ధృవీకరించారు. ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోందని, ఇప్పటికే 37 మందిని మట్టుబెట్టామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు భద్రతా దళాలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది.

## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర

ఏపీలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు పర్యావరణ హిత ఇ–సైకిళ్లను భారీ రాయితీపై అందిస్తోంది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా కుప్పంలో 24 గంటల వ్యవధిలో 5,555 ఇ–సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. పర్యావరణ హితమైన కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.రూ.10 వేల సబ్సిడీ.. రూ.25 వేలకే సైకిల్ ఇ–మోటరాడ్స్ అనే సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, రూ.35,000 విలువైన ఒక్కో ఇ–సైకిల్‌పై ప్రభుత్వం రూ.10,000 రాయితీ కల్పిస్తోంది. దీంతో ప్రజలు కేవలం రూ.25,000 చెల్లించి ఈ సైకిల్‌ను సొంతం చేసుకోవచ్చు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే ఈ సైకిల్ 40 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. విశేషమేమిటంటే ఈ సైకిళ్లను కుప్పంలోనే ఇ–మోటరాడ్ సంస్థ అసెంబుల్ చేస్తోంది.సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తూంసీలోని ప్రజావేదిక వద్దకు ఆయన దాదాపు 3 కిలోమీటర్ల దూరం ఇ–సైకిల్‌పై ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం గిన్నిస్ రికార్డు సాధించినందుకు గాను చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, కుప్పం ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. "ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారు, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని పేర్కొన్నారు. ఇ–సైకిళ్లకు పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- మొదటి పేజి తరువాయి

8 వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని తెలిపారు. వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు.రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవరహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరలో ఉంటుందని తెలిపారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ చేపట్టగా, ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందని అన్నారు.మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో వ్యోమమిత్ర రోబోను అంతరిక్షంలోకి పంపనున్నారు. కాగా, 2027లో చేపట్టనున్న గగన్‌యాన్ మిషన్ కోసం వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన విషయం తెలిసిందే.

## ఏప్రిల్ 30 నాటికి అయోధ్య రామాలయం అన్ని పనులు పూర్తి

- మొదటి పేజి తరువాయి

అవి పూర్తవుతాయని తెలిపారు. రూ.1,900 కోట్లకు గాను ఇప్పటి వరకు రూ.1,600 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఏప్రిల్ 30 నాటికి పేపర్ వర్క్, బిల్లు చెల్లింపులు కూడా పూర్తవుతాయని అన్నారు. ఆ తర్వాత ఆలయం శ్రీరామ జన్మభూమి ఆలయ ట్రస్ట్ పరిధిలోకి వస్తుందని వెల్లడించారు.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

- మొదటి పేజి తరువాయి

2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీ నెయ్యి సరఫరా నిబంధనలను అనర్హులకు అనుకూలంగా మార్చారని పయ్యావుల ఆరోపించారు. గతంలో సరఫరాదారులకు ఉండాల్సిన రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి కల్తీకి తలుపులు తెరిచారని విమర్శించారు. 2022లోనే నెయ్యి నాణ్యతపై అనుమానంతో మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పంపగా, అందులో జంతు అవశేషాలున్నట్లు నివేదిక వచ్చిందని తెలిపారు. కానీ, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.240 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఈ కల్తీ కథలో కీలక వ్యక్తి అని, అతడు లీటరుకు రూ.25 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు సిట్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. చిన్న అప్పన్న ఖాతాకు నేరుగా రూ.4 కోట్లు బదిలీ అయ్యాయని, దీని వెనుక ఉన్న పెద్ద తలలు ఎవరో తేలాల్సి ఉందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ప్రక్షాళన చేపట్టామని పయ్యావుల వివరించారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (చీణణదీ)కు పంపగా, అందులో జంతువుల కొవ్వు కలిసినట్లు శాస్త్రీయంగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. సిట్ చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో కూడా ఈ విషయం స్పష్టంగా ఉందని చెప్పారు. ఇంత స్పష్టమైన నివేదికలు ఉండగా, వైసీపీ నేతలు తమకు క్లీన్‌చిట్ వచ్చిందంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

"దేవుడి విషయంలో తప్పు చేసి పశ్చాత్తాపం లేకుండా సంబరాలు చేసుకుంటున్నారు. మీకు జైళ్లు, బెయిళ్లు కొత్త కాదు, వాటిపై సంబరాలు చేసుకోండి కానీ, స్వామివారి విషయంలో అబద్ధాలు ఆడకండి" అని పయ్యావుల హితవు పలికారు. తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నుంచి తిరిగి వచ్చాక, ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# నిబంధనల మేరకు అక్రిడేషన్ కార్డులు మంజూరు

**– జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ పి.రాజాబాబు**







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 31**

జిల్లాలో పని చేస్తున్న అర్హులైన పాత్రికేయులకు నిబంధనల మేరకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్.. జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ పి.రాజాబాబు చెప్పారు. కలెక్టరేట్లో శనివారం ఆయన అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం జరిగింది. అక్రిడేషన్ల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 84 లోని నిబంధనలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ.రమేష్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు వివరించారు. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన 290 మంది పాత్రికేయులకు తొలి విడతలో అక్రిడేషన్లు మంజూరు చేయాలని కమిటీ నిర్ణయించింది. ప్రకాశం నుంచి వేరుపడి నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడడం, అదేవిధంగా కందుకూరు, అద్దంకి నియోజక వర్గాలు ప్రకాశం జిల్లాలో విలీనం కావడం వలన అక్రిడేషన్ల వెబ్ సైట్లో ఆ వివరాలు పూర్తిస్థాయిలో మ్యాపింగ్ కాలేదు. దీనిపై ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో స్పష్టత వచ్చాక మిగిలిన దరఖాస్తులను తదుపరి సమావేశంలో పరిశీలించేందుకు కమిటీ సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన పాత్రికేయులు ఎన్.వి.రమణ, జి. నాగేశ్వరరావు, ఎం.వెంకట రమణ, మేకపాటి మాల్యాద్రి, ఎ.సుబ్బారావు, సి.ఆనంద్ బాబు, బి.వెంకట్రావు, సిహెచ్.సుధాకర్, సి. మల్లికార్జున, కె.శ్రీనివాసులు, బి.రవికృష్ణ ప్రసాద్, ఎన్.జనార్ధన్, డి.ఎం.హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ దుర్గ భవాని, హౌసింగ్ పి.డి. శ్రీనివాస ప్రసాద్, ఆర్.టి.సి. పర్సనల్ ఆఫీసర్ ఓ. శ్రీనివాసులు, డివిజనల్ పి.ఆర్.వో. దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం – ప్రకాశం

# ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తా..

**రూ. 53 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 31**

గిద్దలూరు లోని ఆర్టీసీ బస్టాండ్ డిపో ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యార్థం చేపట్టనున్న అభివృద్ధి పనులకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 53 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల పనులకు ఎమ్మెల్యే ఆర్టీసీ ఉన్నత అధికారులు కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. ? ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ?మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఆర్టీసీ బస్టాండును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, ప్రయాణికులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.?కేవలం ప్రయాణికులకే కాకుండా, నిరంతరం ప్రజలకు సేవలందించే ఆర్టీసీ ఉద్యోగులకు కూడా బస్టాండ్ ప్రాంగణంలో మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. గత కొంతకాలంగా బస్టాండ్ ఆవరణలో ఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం రూ. 53 లక్షల రూపాయల నిధులతో నాణ్యమైన రోడ్లను నిర్మిస్తున్నట్లు త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చెప్పడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ ఎమ్ సత్యనారాయణ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఈడీ నాగేంద్ర ప్రసాద్, సిటీఎం రవికాంత్, ఇంచార్జ్ డిఎం మౌనిక, కనిగిరి, పొదిలి డిఎంలు, , మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కౌన్సిలర్లు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు తయారీలో

# కల్తీ ముమ్మాటికి నిజం

-ఒక్క శాతం కూడా మంచి నెయ్యి వాడలేదు

-మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

-దేవుళ్ళతో పెట్టుకున్నారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారు

-ఉనికి కోసమే వైసీపీ నేతల ఆరాటం

-లోకేష్ నాయకత్వంలో అభివృద్ధిలో ముందడుగు

-సూపర్ సిక్స్ అమలులో ఏపీ టాప్

-వేగవంతమైన అభివృద్ధికి చిరునామాగా కందుకూరు

-మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రి ఆనం, ఎమ్మెల్యే ఇంటూరి, బీద రవిచంద్ర, దివి శివరాం





**కందుకూరు పెన్ పవర్, జనవరి 31:**

భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ ముమ్మాటికి నిజమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. కేవలం రసాయనాలు ఉపయోగించి తయారుచేసిన కల్తి నెయ్యిని లడ్డు తయారీలో ఉపయోగించారని, కనీసం ఒక్క శాతం కూడా మంచి నెయ్యిని వాడలేదని మంత్రి తెలిపారు. సిబిఐ, సిట్ దర్యాప్తులో అధికారులు ఇదే తేల్చారని అన్నారు. కందుకూరు పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు నియమించిన కమిటీ అన్ని విధాలుగా దర్యాప్తు చేసి, కల్తీ నెయ్యి గుట్టు విప్పిందని మంత్రి ఆనం వెల్లడించారు. సిట్ నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించిందని, కొద్దిరోజులు ఆగితే, స్కామ్ లో సూత్రధారులు ఎవరు, ఎంతెంత మింగేశారో లెక్కలు బయటికి వస్తాయన్నారు. అయితే వాస్తవాలను దాచిపెట్టి, వైసిపి పదే పదే అబద్ధాలు ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. ఒక అబద్ధాన్ని ఎన్నిసార్లు చెప్పినా, అది ఎప్పటికీ నిజం కాదని విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

విజయనగరం జిల్లా రామతీర్థం లో రాముడి విగ్రహంతల వేరు చేయడం, అంతర్వేది మరియు కొండ బిట్రగుంటలలో స్వామివారి రథాలను తగలబెట్టడం, దుర్గమ్మ గుడిలో వెండి సింహాల బొమ్మలు మాయం కావడం... వాటన్నిటిలో వైసిపి ప్రమేయం కచ్చితంగా ఉందన్నారు. దేవుళ్లతో పెట్టుకున్నారు కాబట్టి గత ఎన్నికల్లో ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని రామనారాయణరెడ్డి చురకలు అంటించారు. రామబాణం ధాటికి వైసిపి విలవిలలాడడం గత ఎన్నికల్లో చూసామని, అయినప్పటికీ జగన్మోహన్ రెడ్డికి బుద్ధి మారలేదని ఆనం విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర నేతలను వైసీపీ నేతలు విచక్షణ రహితంగా విమర్శిస్తున్నారని, అలా మాట్లాడడానికి మీకు సిగ్గుందా అని ఆనం సూటిగా ప్రశ్నించారు. తాము కూడా అలాగే మాట్లాడగలమని, కానీ తమకు సంస్కారం అడ్డు వస్తోందని అన్నారు. ఇకనైనా నికృష్ట రాజకీయాలను జగన్మోహన్ రెడ్డి మానుకోవాలని ఆయన హెచ్చరించారు. తమ కార్యకర్తలను వదిలిపెడితే మీ సంగతి తేలుస్తారని, టిడిపి కార్యకర్తల కాలిగోటికి కూడా సరిపోరని మంత్రి వ్యాఖ్యానించారు.

లిసూపర్ సిక్స్ సక్సెస్ చేసాంలి

కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అన్నింటిని దాదాపు నెరవేర్చామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాకు వెల్లడించారు. తల్లికి వందనం 11 ద్వారా తల్లుల ఖాతాల్లో ఒకేసారి 10,500 కోట్లు జమ చేశామని చెప్పారు. ఇప్పటికే మూడు విడతలుగా ఉచిత సిలిండర్లు అందించామని చెప్పారు. అన్నదాత సుఖీభవ నిధులు మూడో విడత ఫిబ్రవరి మొదటి వారంలో అందించబోతున్నామన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఏడాదికి 1140 కోట్ల భారాన్ని కూటమి ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో 32 వేల కోట్ల రూపాయల కరెంటు చార్జీలను జనం నెత్తిన వేశారని, తాము ట్రూ అప్ చార్జీలను తగ్గిస్తున్నామని మంత్రి వివరించారు. ఏడాది 4 వేల కోట్లు తగ్గించగా, రాబోయే మూడేళ్లలో మొత్తం 30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా చూస్తున్నామని చెప్పారు. ప్రకటించిన రోజు నుంచే ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తాలను పెంచి ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానిదని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో 63.26 లక్షల మందికి 2,739 కోట్ల పింఛన్ల మొత్తాన్ని నెలనెలా ఇస్తున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలో 2.2 లక్షల మందికి 95 కోట్లు, కందుకూరు నియోజకవర్గంలో 35 వేల మందికి 17 కోట్ల రూపాయల పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

లిఆలయాల అభివృద్ధికి చర్యలులి

రాష్ట్రంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 27 వేల ఆలయాలు ఉన్నాయని, వాటిలో పురాతన ఆలయాలను బాగు చేయించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లాలో 150 ఆలయాల పునర్నిర్మాణానికి 1.85 కోట్లు, కందుకూరు నియోజకవర్గం లో 32 ఆలయాల కోసం 33 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 5800 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు ప్రతినెల 10 వేల చొప్పున విడుదల చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

లివేగమైన అభివృద్ధి దిశగా కందుకూరులి

ఇప్పటివరకు అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న ప్రకాశం జిల్లాలో కందుకూరు నియోజకవర్గం ఒకటని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఇకనుంచి వేగంగా అభివృద్ధి చెందే ప్రాంతంగా మారబోతుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలతో బిపిసిఎల్, 50 వేల కోట్ల రూపాయలతో ఇండోసోల్ ప్రాజెక్ట్, ఇంకా పోర్టు కార్యకలాపాలు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. వాటి వల్ల భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.

లిమాలకొండ పైకి రెండో ఘాట్ రోడ్డులి

ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ దేవస్థానం పైకి రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం త్వరలోనే మొదలు కాబోతోందని మంత్రి రామనారాయణరెడ్డి ప్రకటించారు. ఇప్పటికే అందుకోసం ప్రతిపాదనలు తయారయ్యాయని, మరో మూడు నెలల్లో నిధులు కూడా మంజూరు అవుతాయని మంత్రి చెప్పారు. కొండ పైన కొలువైన లక్ష్మీ అమ్మవారి ఆలయం పై కప్పు శిథిలావస్థకు చేరిన విషయం గురించి మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా.. నిపుణులను రప్పించి, పాత ఆలయ రూపాన్ని ఏమాత్రం మార్చకుండా త్వరలో స్లాబు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. కందుకూరు పట్టణంలో అంకమ్మ తల్లి ఆలయం గురించి మంత్రి మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరిక మేరకు దేవాలయం చుట్టూ షాపుల నిర్మాణానికి అనుమతి ఇచ్చామని చెప్పారు. కొత్తగా నిర్మించిన షాపుల ద్వారా ఏడాదికి 36 లక్షల ఆదాయం వస్తుందన్నారు. అలాగే అక్కడి పూజారులకు త్వరలో క్వార్టర్స్ నిర్మిస్తామని, అందుకోసం త్వరలో 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని చెప్పారు. క్వార్టర్స్ నిర్మించగా మిగిలిన స్థలంలో కూడా షాపులు నిర్మించి ఆదాయం పెంచుతామన్నారు. అలాగే రాజగోపుర నిర్మాణానికి కూడా కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు పోకూరి రాంబాబు చదలవాడ కొండయ్య, షేక్ రూబీ పాల్గొన్నారు.

## సభ్య సమాజం తలదించుకునేలా

# అంబటి వ్యాఖ్యలు

**చంద్రబాబుకు అంబటి రాంబాబు..**

**వైఎస్ జగన్ క్షమాపణ చెప్పాలి**

**ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు డిమాండ్**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 31**

వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు తీవ్రంగా మండిపడ్డారు. బాధ్యతాయుత రాజకీయ నాయకుడిగా వ్యవహరించాల్సిన వ్యక్తి, స్థాయి మరిచి వ్యక్తిగత దూషణలకు దిగడం, వైకాపా రాజకీయ సంస్కృతి ఎంత దిగజారిందో స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమేనని, కానీ వ్యక్తిగత అవమానాలు, నీచ పదజాలం రాజకీయంగా అంగీకరించదగినవి కావని జనార్దన్ హితవు పలికారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు ముందు ఆయనే కాకుండా, వాటిని అడ్డుకోలేని వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అయన డిమాండ్ చేశారు. వైకాపా ఎదుర్కొన్న ఘోర పరాజయానికి ప్రజలను నిందించడం పూర్తిగా హాస్యాస్పదమని, ఆ పార్టీ పతనానికి పూర్తి బాధ్యత వైకాపా నాయకులదేనని అయన స్పష్టం చేశారు. వైకాపా ఓటమి ప్రతిపక్షాల కుట్ర వల్ల కాదని, అది పూర్తిగా వారి అహంకారం, అదుపు లేని మాటలు, ప్రజా వ్యతిరేక విధానాల ఫలితమని వ్యాఖ్యానించారు. ప్రజలను,వ్యవస్థలను, రాజ్యాంగబద్ధ సంస్థలను, వ్యక్తులను దూషిస్తూ మాట్లాడటమే రాజకీయ బలం అన్న భ్రమ వైకాపా నేతల్లో బలంగా చోటు చేసుకుందని, అదే వారి రాజకీయ పతనానికి మూలకారణమైందన్నారు. వైకాపాకు శత్రువు బయట ఎక్కడో లేదని, అద్దంలో చూసుకుంటేనే వారి అసలు శత్రువు కనిపిస్తాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. వైకాపా ఓటమి ఎన్నికల రోజున ప్రారంభం కాలేదని, 5 సంవత్సరాల వారి నాయకుల మాటల్లో, ప్రవర్తనలోనే మొదలైందని అయన అన్నారు. అహంకారం, అసహనం , దూషణలు , ప్రజా వ్యతిరేకత , పార్టీ పతనం ఇదే వైకాపా రాజకీయ ప్రయాణమని జనార్దన్ వివరించారు.

# స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## పారిశుద్ధ్యం ,పరిశుభ్రత అమలులో ప్రజలు భాగస్వాములు కావాలి -ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రత పారిశుద్ధ్యం అవసరం

## దద్దవాడలో చెత్త సేకరణ ట్రాక్టర్‌కు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి.

**కొమరోలు పెన్ పవర్ జనవరి 31**

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇల్లు ,ఇంటి పరిసర ప్రాంతాలు ,వీధులలో పరిశుభ్రత పారిశుధ్యం ఎంతో అవసరమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు .శనివారం దద్దవాడ గ్రామ సచివాలయ ప్రాంగణంలో జరిగిన చెత్త సేకరణ నూతన ట్రాక్టర్ కు అశోక్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. నూతన ట్రాక్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ట్రాక్టర్ ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడుతూ ,గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని, సంపూర్ణ ఆరోగ్యానికి ఆహారం నీరు స్వచ్ఛమైన గాలి ఎంత అవసరమో ,పరిశుభ్రత, పారిశుధ్యం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. అపరిశుభ్రత పారిశుధ్య లోపం ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపుతోందని అన్నారు. అందువల్ల ప్రజలు తమ ఇళ్ళ ముందుకు వచ్చే చెత్త బండ్లలో ఇళ్లలోని పొడి చెత్త తడి చెత్తను వేరు చేసి వేయాలని కోరారు .రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం పరిశుభ్రత ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని ,అందువల్ల ప్రజలు ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ,రాష్ట్ర అభివృద్ధి కట్టుబడి పనిచేస్తున్నదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ హామీలన్నింటినీ దాదాపుగా అమలు చేసి ప్రజలకు



మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నదని ఆయన పేర్కొన్నారు ప్రతిపక్షాల మోసపు మాటలను నమ్మవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అంకిత భావంతో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లప్పుడూ చేదోడు వాదోడుగా ఉంటూ సంపూర్ణ మద్దతును ప్రకటించాలని పిలుపునిచ్చారు .ఆ కార్యక్రమంలో దద్దవాడ సర్పంచ్ భూమా రమణమ్మ, తాసిల్దార్ భాగ్యలక్ష్మి ,ఏపీవో మహాలక్ష్మి దేవి ,ఎంపీడీవో చెన్నారావు, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, పలువురు మండల అధికారులు, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ



అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు తిరుమలరెడ్డి ,షేక్ హసీనా, గజ్జలకొండ నారాయణ , కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి, ఎడమ కళ్ళు సహకార సంఘం చైర్ పర్సన్ బిజ్జం రవీంద్రారెడ్డి ,దద్దవాడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బిజ్జం వెంకట్రామిరెడ్డి, దద్దవాడ గ్రామ సచివాలయ కార్యదర్శి కటారు రమణ, వీఆర్వో రంగనాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది,,దద్దవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పొదిలిలో చురుగ్గా పెన్షన్ల పంపిణీ





**పొదిలి, పెన్ పవర్, జనవరి 31**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పొదిలిలో చురుగ్గా జరిగింది. ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్ దారులకు అందించే పెన్షన్ నగదు కార్యక్రమం ఆదివారం ఒకటో తేదీ రావడంతో ఒక్కరోజు ముందుగానే శనివారం నాడు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉదయం నుండే సచివాలయం కు చెందిన అధికారులు, తెలుగుదేశం నాయకులు పెన్షన్ దారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదును అందజేశారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు తమ ఇండ్ల వద్దకు వచ్చి పెన్షన్ సొమ్మును అందజేసినందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి, అధికారులకు, నాయకులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నివాళులు అర్పించిన ముత్తుముల కృష్ణ కిశోర్



**మార్కాపురం, పెన్ పవర్, జనవరి 31**

జిల్లా గిద్దలూరు మండలం పొడలకుంటపల్లి గ్రామంలో ఉంటున్న సర్పంచ్ ఆవుల రాజగోపాల్ గారి పెద్దనాన్న గారు అయిన ఆవుల పోలురాజు (87) గారు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు గౌ " శ్రీ ముత్తుముల కృష్ణ కిశోర్ " రెడ్డి గారు వారి నివాసం వద్దకు వెళ్లి పూల మాల వేసి నివాళులు అర్పించారు వీరితో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మధుసూదన్, కడియం శేషగిరి, వీరనారాయణ, మోరెబోయిన శేఖర్, మహేశ్వరరావు, వేల్పుల మహేంద్ర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# మర్రిపాలెం చెంచు గిరిజన గూడెంలో పొలంబడి








**పెద్ద దోర్నాల పెన్ పవర్ డిసెంబర్ 31**

మండలంలోని మర్రిపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ వారు మేలైన యాజమాన్య పద్ధతులపై జి ఏ పి పొలం బడి కార్యక్రమం శనివారంనిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ, జొన్న పంటను క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎరువుల యాజమాన్యం సూక్ష్మ పోషకాల యాజమాన్యం ప్రస్తుతం పంటపై సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది . అలాగే ఈ కార్యక్రమంలో జొన్న సాగుచేసిన రైతుల పంటలను సందర్శించి ప్రస్తుతం జొన్న పంటలో జొన్న పంట బెట్ట పరిస్థితుల్లో ఉన్నందున పై పాటుగా 19.19.19 కిలో ఒక ఎకరానికి పై పాటుగా పిచికారి చేసుకోవాలని చెప్పి రైతులకు తెలియజేశారు ఈ విధంగా చేయటం వలన పంటను 10 నుంచి 15 రోజుల వరకు బెట్ట పరిస్థితులు నుండి పంట ను కాపాడుకోవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలంబడి రైతులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేదల పాలిటి వరం

## దద్దవాడ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**కొమరోలు పెన్ పవర్ జనవరి 31**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం పేదల పాలిటి వరం అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దద్దవాడ గ్రామపంచాయతీలోని సామాజిక పెన్షన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు ఆ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వృద్ధులు వికలాంగులు వితంతువులు శాశ్వతంగా మంచాల పరిమితమైన రోగులను ఆదుకునేందుకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి నెల 1వ తేదీన పంపిణీ చేయుటకు చర్యలు తీసుకున్నదని తెలిపారు గత ప్రభుత్వము ఇస్తున్న సామాజిక పెన్షన్లను 3000 నుంచి 4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేనని పేర్కొన్నారు ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం కావడంతో పెన్షన్దారులకు ఇబ్బందులు ఎదురు కాకుండా ఉండేందుకు వీలుగా ఫిబ్రవరి మాసానికి సంబంధించిన సామాజిక పెన్షన్లను ఒకరోజు ముందే పంపిణీ చేయుటకు చర్యలు తీసుకున్నట్లుగా ఆయన తెలిపారు. పేద నిరుపేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తాను నిధులు నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు ఆ కార్యక్రమంలో కొమరోలు తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి, ఎంపీడీవో చెన్నారావు, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు తిరుమలరెడ్డి ,షేక్ హసీనా ,గజ్జలకొండ నారాయణ , కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ , కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు తెలుగుదేశం పార్టీ నాయకులు వీరం రెడ్డి శంకర్ రెడ్డి ,వార్డు మెంబర్ షేక్ సుభాని ,దద్దవాడ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బిజ్జం వెంకట్రామిరెడ్డి, ఎడమకల్లు సహకార సంఘం చైర్మన్ బిజ్జం రవీంద్రారెడ్డి తోపాటు గిద్దలూరు కొమరోలు మండలాలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన పోట్ల గోవింద్..

**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 31**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం గంగవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.పుల్లల చెరువు మండల టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచే పింఛన్ పంపిణీ కార్యక్రమం సందడిగా సాగింది. ఎంపీడీవో మరియదాస్,అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు కలిసి గ్రామంలోని ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి పింఛన్లను అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.ఉదయం 6 గంటలకు ప్రారంభమైన పింఛన్ పంపిణీలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పాల్గొన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెంచిన పింఛన్లు అందించబడుతున్నాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. వృద్ధులు, వితంతువులకు నాలుగు వేల రూపాయలు, వికలాంగులకు ఆరువేల రూపాయలు చొప్పున నేరుగా ఇంటి వద్దనే అందజేశారు. గ్రామంలోని ప్రతి లబ్ధిదారుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు చేరేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు పోట్ల గోవింద్ తెలిపారు. ప్రభుత్వం



తెచ్చిన సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేటట్లు టీడీపీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాస్, కాకర్ల కోటయ్య,సెక్రటరీ వెంకటేశ్వర్లు, ఏపీవో మోషే, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కేశనపల్లి బక్కయ్య,సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య చరిత్రలో డాక్టర్ శ్రీ హరి రెడ్డి అపూర్వ ఘనత

## - లండన్ రాయల్ కాలేజ్ అఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ఎంఆర్సిఈఎం పూర్తి చేసిన ప్రకాశం జిల్లా తొలి వైద్యులు గా చరిత్ర

**కలెక్టరేట్ ఒంగోలు ,**
**పెన్ పవర్ జనవరి 31**

ప్రకాశం జిల్లా వైద్య చరితలు మరో అపూర్వమైన ఘనతను సాధించారు కిమ్స్ హాస్పిటల్ లో వైద్యులుగా చికిత్స చేస్తున్న డాక్టర్ తూము శ్రీహరి రెడ్డి. తూము శ్రీ హరి రెడ్డి, చిన్నతనం నుండి వ్యాధిగ్రస్తులైన పేదవారికి సేవ చేయాలని గవర్నమెంట్ స్కూల్ లో తెలుగు మీడియం లో పట్టుదల గా చదివి 1992 లో ఎంసెట్ లో ఉమ్మడి రాష్ట్రంలో 20 వ ర్యాంకు సాధించి, ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో యం బి బి ఎస్,ను అభ్యసించి, పై చదువుల కొరకు అమెరికా, జమైకా లాంటి దేశాలకు వెళ్లి అనుభవం సంపాదించి, అత్యవసర సేవలలో యం. డి, పాండిచ్చేరి లో అభ్యసించారు. ప్రకాశం జిల్లాలో అత్యవసర సేవలను మెరుగు పరిచేందుకు తన సొంత జిల్లాకు వచ్చి వివిధ పి. జి కోర్సులు స్టార్ట్ చేసి, ఎంతో మందికి అత్యవసర సేవా విభాగం లో శిక్షణ ఇచ్చారు.



కోవిడ్ లో విశిష్ట సేవలు అందించారు. మన కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలు కు గొప్ప గౌరవం, విశేష గుర్తింపుని తెచ్చిన ఘనత, మన మెడికల్ డైరెక్టర్ డా టి. శ్రీ హరిరెడ్డి దే అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. రాయల్ కాలేజ్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్, లండన్ నుండి ఎంఆర్సిఈఎం పూర్తి చేయడం ఎంతో గర్వకారణం. ప్రకాశం జిల్లాలో తొలిసారిగా ఈ గౌరవ పురస్కారాన్ని సాధించిన వ్యక్తిగా కీర్తి గడించిన డా. శ్రీ హరి రెడ్డి ని కిమ్స్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ అభినందనలు తెలియజేశారు. 2026 జూలై నెలలో లండన్ లో ని రాయల్ కాలేజ్ అఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్ నుండి ఈ అవార్డు స్వీకరించున్నునారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ లో మెడికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న డా. శ్రీ హరి రెడ్డి ని కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ల బృందం హాస్పిటల్స్ సిబ్బంది పలువురు వైద్యులు నగర ప్రముఖులు అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## మార్కాపురం శాసనసభ్యులు నారాయణరెడ్డి స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జనవరి 31**

ప్రజా సమస్యల్ని పరిష్కరించడమే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. శనివారం నాడు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను, ముఖ్యంగా ప్రజలకు సాగు త్రాగునీటి సరఫరా అందించే కాలువలను ఆక్రమిస్తే, అందుకు కూల్చివేతే సరైన పరిష్కారమని అభిప్రాయపడ్డారు. కాలువలు ఆక్రమించి నిర్మాణాలు సాగిస్తే అటువంటివారు ఎటువంటి ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ, ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే నారాయణరెడ్డి హెచ్చరించారు. ప్రజాదర్బార్లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆయా అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి తో పాటు పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, మండల తహసిల్దార్ ఎం.వి కృష్ణారెడ్డి, మునిసిపల్ కమిషనర్ ఏ మారుతి రావు తోపాటు వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్



**కొమరోలు పెన్ పవర్ జనవరి 31**

కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని ముత్తరాసుపల్లె గ్రామంలో శనివారం కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో చురువుగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్లను 4000 రూపాయలకు పెంచిందని, అంతేకాక ప్రతినెలా ఒకటవ తేదీనే పెన్షన్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నదని తెలిపారు. ఫిబ్రవరి మాసం ఒకటవ తేదీన ఆదివారం కావడంతో పెన్షన్దారులకు ఇబ్బందులు, అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు వీలుగా ఈ నెల 31వ తేదీనే పెన్షన్లు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి ,సంక్షేమానికి కృషి చేస్తున్నారని ,అలాగే గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి గిద్దలూరు శాసన సభ్యులు అశోక రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించి సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆ కార్యక్రమంలో తాటిచెర్ల గ్రామ సచివాలయ సిబ్బంది, పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గిద్దలూరు - శ్రీశైలం ఆర్టీసీ సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల..

## స్వయంగా ఆర్టీసీ బస్సు నడిపిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి








**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 31**

పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం గిద్దలూరు ఆర్టీసీ డిపో నుండి నూతన బస్సు సర్వీసును స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం నాడు ప్రారంభించారు. ?ఆర్టీసీ డిపో ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని నూతన బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర పర్యటనకు వెళ్లే భక్తులకు రవాణా ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈ సర్వీసును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఉపయోగపడే అనేక ఆర్టీసీ సర్వీసులను రద్దు చేశారని మండిపడ్డారు.?ప్రయాణికుల కనీస అవసరాలను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. ?ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, గిద్దలూరు డిపోకు మరిన్ని నూతన బస్సులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ?అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్వయంగా స్టీరింగ్ పట్టి బస్సును నడిపారు. ఎమ్మెల్యే డ్రైవర్ సీటులో కూర్చుని బస్సు నడపడం చూసి అక్కడున్న ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు కార్యకర్తలు ఆశ్చర్యానికి లోనవడమే కాకుండా, ఆయన ఉత్సాహాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిత్ర లేఖనం పోటీల్లో గెలుపొందిన ఆర్టీసీ సిబ్బందికి బహుమతులు అందచేశారు. అదే విధంగా జీరో ఫెయిల్యూర్స్ అవార్డుకు గిద్దలూరు డిపో ఎన్నిక కావటంతో డిపో సిబ్బందిని అభినందిస్తూ ఇన్ఛార్జ్ డిఎం కు ప్రశంశా పత్రం అందచేశారు..

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ ఎమ్ సత్యనారాయణ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఈడీ నాగేంద్ర ప్రసాద్, సిటీఎం రవికాంత్, ఇంచార్జ్ డిఎం మౌనిక, కనిగిరి, పొదిలి డిఎంలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కౌన్సిలర్లు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీస్ ఇచ్చిన అంగన్వాడీలు.



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 31**

ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు గిద్దలూరు ప్రాజెక్టులోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఫిబ్రవరి 12వ తేదీన సమ్మె చేస్తున్నామని శనివారం గిద్దలూరు ఐసిడిఎస్ అధికారి కె మహిత కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి స్వర్ణ, ఏ మున్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అయినా ఇప్పటికీ అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలన్నారు. గిద్దలూరు ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు 12వ తేదీ బంద్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, కొండమ్మ, కే బాలమ్మ, నాగలక్ష్మి, మరియు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# తెల్ల తెల్లవారగానే పెన్షన్ల పంపిణి కార్యక్రమం



**దొనకొండ జనవరి 31 పెన్ పవర్**

మండలం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మరియు కడియాల లలిత సాగర్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు షేక్ సుభాని, కొమ్మ తోటి సుబ్బయ్య వారి ఆధ్వర్యంలో ఒబ్బాపురం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పలువురు నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో పరిపాలనను సమర్ధవంతంగా నడిపిస్తున్నారని, పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ నెలనెల ఎన్టీఆర్ భరసా పెన్షన్ పంపిణీ చేశారు అన్నారు.. మండలంలో ఒబ్బాపురం ఎర్రబాలెం బాధాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపీణీ పండుగ వాతావరతణంలో జరిగింది , ఈ సందర్భంగా తెదేపా మండల సీనియర్ నాయకులు షేక్ సుభాని మాట్లాడుతూ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన కేవలం 10 రోజుల్లోనే పింఛనును రూ.3,000 నుండి రూ.4,000 కు పెంచిందని వికలాంగుల పింఛను 3000 నుండి 6 వేలకు పెంచారంటూ అది చంద్ర బాబుకు పేదలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ కార్యాక్రమంలో సచివాలయ సిబ్బంది, మండలంలోని నాయకులు,తెదేపా మండల సీనియర్ నాయకులు షేక్ సుభాని, కొమ్మతోటి సుబ్బయ్య, ఆయా గ్రామాలలో నాయకుల ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ చేయడం జరిగింది.

# ప్రాంగణ ఎంపికలలో 286 మంది శ్రీహర్షిణి విద్యార్థుల ఎంపిక




**కార్పొరేషన్ పెన్ పవర్ ,ఒంగోలు జనవరి 31**

ఒంగోలు శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ కేజీ కళాశాలలో శనివారం బెంగళూరుకు చెందిన ఫాక్స్ కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఎంపికలలో శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలకు చెందిన 286 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఫాక్స్ కాన్ అను కంపెనీకి 156, టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీకి 130 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 2.5 లక్షలు, ఎంపికైన విద్యార్థులు ఫిబ్రవరి 1 నుండి వారి యొక్క విధులలో చేరవలసి ఉంటుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కాలేజీ స్థాపించిన నాటి నుండి డిగ్రీ విద్యార్థులకు ఇంజనీరింగ్ తో పోటీగా ప్రాంగణ ఎంపికలను నిర్వహిస్తూ వాటికి కావలసిన కోచింగ్ కూడా డిగ్రీ మొదటి సంవత్సరం నుండే ఉచితంగా ఇస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీహర్షిణి అని తెలియజేశారు. ప్రతి సంవత్సరం శ్రీ హర్షిణి విద్యాసంస్థలలో డిగ్రీ పూర్తయిన విద్యార్థులు డిగ్రీతో పాటు ప్రాంగణ ఎంపికలలో నియామక పత్రాలను కూడా తీసుకొని వెళ్లడం సంతోషకరమైన పరిణామం అన్నారు. అదేవిధంగా త్వరలో ప్రముఖ మల్టీ నేషనల్ సాఫ్ట్వేర్ కంపెనీలైన హెచ్ సి ఎల్, క్యాప్ జెమిని, ఇన్ఫోసిస్, హెచ్డిఎఫ్సి, యాక్సిస్, డివిస్ ల్యాబ్, హెటేరో ల్యాబ్, అరబిందో ల్యాబ్స్ కంపెనీలతో కూడా ప్రాంగణ ఎంపికలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత , శ్రీహర్షిణి విద్యాసంస్థల డీన్ దాది ఆంజనేయులు , ప్రిన్సిపల్ నాగేంద్ర కుమార్, ఏఓ ప్రతాప్, గిరీష్ , శంకర్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# గర్భిణీలు రక్తహీనతను ఎలా అధిగమించాలి

### " ప్రసూతి స్త్రీ సంతాన సాఫల్య వైద్యురాలు యమ్. స్వర్ణలక్ష్మి సూచనలు

### " సుఖప్రసావానికి 10 శాతం హిమోగ్లోబిన్ ఉండాలి.

**పామూరు, పెన్ పవర్ జనవరి 31**

గర్భిణీలలో ముఖ్యంగా రక్తహీనత కనబడు తుంది రక్తహీనతను నిర్లక్ష్యం చేయడంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. రక్తహీనత లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్న చిట్కాలతో రక్తహీనతను అధిగమించవచ్చని ప్రసూతి మరియు స్త్రీ వైద్య నిపుణులు యమ్. స్వర్ణలక్ష్మి తెలిపారు. సృష్టి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ యమ్. స్వర్ణలక్ష్మి మాట్లాడుతూ రక్తహీనత అంటే ఆనమీయా రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండడం వల్ల ఆక్సిజన్ కొరత ఏర్పడుతుంది హిమోగ్లోవిన్ అన్ని అవయవాలకు ఆక్సిజన్ అందిస్తుంది. అవయవాలకు ఆక్సిజన్ అనేది చాలా ముఖ్యం రక్తహీనత ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా గర్భిణీల్లో కనిపిస్తుంది. గర్భిణీలలో రక్తం డయల్యుయేషన్ ఎక్కువగా ఉంటుంది నీటి శాతం పెరగడం వల్ల రక్తం పలుచబడుతుంది దీంతో అనేమియా గర్భిణీలలో సాధారణంగా వస్తుంది. సాధారణ మహిళల్లో హిమోగ్లోవింగ్ 12 నుంచి 14 శాతం ఉంటుంది. గర్భిణీలకు 12 నుండి పది శాతానికి తగ్గిపోతూ ఉంటుంది. 8 శాతానికి హిమోగ్లోబిన్ పడిపోతే సివియర్ అనేమియా10 శాతం హిమోగ్లోబిన్ ఉంటే కాన్పు సమయంలో రిస్క్ తక్కువగా ఉంటుంది. గర్భిణీలకు ఐరన్ ఎక్కువ అవసరం ఉంటుంది. ముఖ్యంగా ఆకుకూరలు, పప్పులు, బెల్లం, పల్లిపట్టీలు, నువ్వుల లడ్డు, తాజా పండ్లు, కూరగాయలు, మటన్, లివర్, గుడ్లు, తీసుకుంటే హిమోగ్లోవింగ్ త్వరగా పెరుగుతుందని యమ్. స్వర్ణలక్ష్మి అన్నారు.

**రక్తహీనత లక్షణాలు..:** ఆయాసం, కాళ్లు, చేతులు, నొప్పులు, రక్తహీనత ఎక్కువగా ఉంటే మొహం, కాళ్ల వాపులు, ముఖం పాలిపోయినట్టు ఉండడం, గర్భిణీలు రక్తహీనతను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లే అవకాశాలు ఉంటాయి. గర్భిణీకి మొదటి మూడు నెలలు రక్తహీనత ఎక్కువగా ఉంటే అబార్షన్ అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. రక్తహీనత రెండో దశలో : లోపల బిడ్డ పెరగకపోవడం, బరువు తక్కువగా ఉండడం నెలలు నిండకుండానే ప్రసవం కావడం రక్తహీనత వల్ల ప్రసవ సమయంలో ఆక్సిజన్ సరిగా అందకపోవడం నొప్పులు సరిగా తీయలేకపోవడం ప్రసవం తర్వాత తల్లికి ప్రమాదం జరిగే అవకాశం 'ఆక్సిజన్ అందకపోవడం మజిల్ కాంట్రాక్షన్ ఆక్సిజన్ సప్లై సరిగ్గా లేకపోవడం వల్ల రక్తం ఎక్కువగా పోవడం ప్రాణాపాయ స్థితిలో వెళ్లే అవకాశాలు ఉంటాయి. ఎప్పటికప్పుడు హిమోగ్లోవిన్ శాతాన్ని పరీక్ష చేయించుకోవాలి ఆమె సూచించారు. ముఖ్యంగా ఐదు, ఏడూ, తొమ్మిది నెలల్లో, ఐదో నెల నుండి పోలిక్ యాసిడ్, ఐరన్ టాబ్లెట్లు, వాడాలి. మంచి ఆహారం తీసుకున్నప్పటికీ టాబ్లెట్లు తప్పనిసరిగా వేసుకోవాలి. ఎందుకంటే తల్లి నుండే బిడ్డకి రక్తం వెళ్తుంది. దీంతో నెలలు నిండేకొద్దీ తల్లిలో రక్తం తగ్గుతూ వస్తుంది. గర్భిణీలలో ఎంత ఆహారం తీసుకున్నప్పటికీ అది జీర్ణమై10 శాతం మాత్రమే రక్తంగా మారుతుంది. వైద్యుల సూచన మేరకు టాబ్లెట్లు తప్పనిసరిగా వేసుకోవాలి. నులిపురుగుల సమస్యతో ఎంత ఆహారం, టాబ్లెట్లు వేసుకున్నప్పటికీ రక్తం వృద్ధి చెందదు వెంటనే వైద్యులను సంప్రదించాలి. తల్లి రక్తహీనత బిడ్డ కు వస్తే కామెర్లు రావచ్చు తగిన జాగ్రత్తలు తీసుకుంటే తరచూ వైద్యుల్ని సంప్రదిస్తూ వారి సూచనలు పాటిస్తూ నిర్లక్ష్యం చేయకుండా ఉంటే సుఖ ప్రసవం జరుగుతుంది, తల్లి, బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉంటారని డాక్టర్ యమ్. స్వర్ణలక్ష్మి అన్నారు.

# కూటమి ప్రభుత్వానికి వెంకటేశ్వరస్వామి బుద్ధి చెప్పాలి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 31**

తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని,కలియుగ వెంకటేశ్వరస్వామి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వైస్సార్సీపీ నాయకులు అన్నారు.వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన తిరుపతి లడ్డులో జంతువుల కలిసిందని కూటమి ప్రభుత్వం విషప్రచారం చేసి జగన్ ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసేందుకు కుట్ర చేసిందని,హిందువులు అత్యంత పవిత్రప్రదంగా భావించే తిరుపతి మహా ప్రసాదమైన లడ్డును తమ రాజకీయ లబ్ధికోసంకుతంత్రం చేయడం దేవుడు క్షమించడని అన్నారు. ప్రభుత్వ విచారణ సంస్థలు విచారణ చేసి కోర్టుకు సమర్పించిన చార్జీషీట్లో స్పష్టం చేయడం జరిగిందని,కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలనుకూటమి ప్రభుత్వం, నాయకులు గాయపరుస్తున్నారని, వారికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలొవైస్సార్సీపీ జిల్లా సహాయ కార్యదర్శి ఒంగోలు మూర్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వానాద్,కొప్పర్తి ఓబుల్ రెడ్డి,కందూరి గురు ప్రసాద్,సయ్యద్ జాబివుల్లా,దోగిపర్తి సంతోష్ కుమార్,పబ్బిశెట్టి శ్రీను,సురే శ్రీను,యక్కలి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు నివాసంపై దాడి హేయమైన చర్య: డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్




**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 31:**

మాజీ మంత్రి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి. రాంబాబు నివాసం పై జరిగిన దాడిని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి. అశోక్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ టీడీపీ శ్రేణుల తీరుపై మండిపడ్డారు.?రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు ఉండటం సహజమని, అయితే సిద్ధాంతపరంగా పోరాడాలే తప్ప ఇలా వ్యక్తిగత దాడులకు దిగడం అత్యంత దుర్మార్గమని అశోక్ కుమార్ పేర్కొన్నారు. నాయకుల ఇళ్లపై పడి విధ్వంసం సృష్టించడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులే లక్ష్యంగా దాడులు పెరిగిపోయాయని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ప్రోద్బలంతో జరుగుతున్న కక్షసాధింపు చర్యేనని అశోక్ కుమార్ దుయ్యబట్టారు.

**వెంటనే చర్యలు తీసుకోవాలి**

శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వం, ఇలాంటి హింసాత్మక ఘటనలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. అంబటి రాంబాబు నివాసంపై దాడికి పాల్పడిన రౌడీ మూకలను వెంటనే గుర్తించి, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు ఇలాంటి భౌతిక దాడులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

# గంజాయి అక్రమ రవాణాపై ప్రకాశం పోలీసుల ఉక్కుపాదం

**- ఒంగోలు రైల్వే స్టేషన్ లో, రైళ్లలో విస్తృత తనిఖీలు**

**- సుమారు 15 కేజీల గంజాయి స్వాధీనం**



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 31**

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సైలు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది సమన్వయంతో పాల్గొని, మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం 'రాక్సీ' సహాయంతో ఒంగోలు రైల్వే స్టేషన్తో పాటు పలు ఎక్స్ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా పూర్తిగా పరిశీలించారు. ఈ క్రమంలో రైలు నెం. 18189 -- ఎర్నాకులం ఎక్స్ప్రెస్లో ఒంగోలు నుంచి కావలి వరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు 15 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఒడిశా కు చెందిన పృథ్వీ రాజ్ బాగ్, తమిళనాడు కు చెందిన వి. జగదీష్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని, తదుపరి దర్యాప్తు నిమిత్తం జి.ఆర్.పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు సుదర్శన్, శ్రీరామ్, చెంచయ్య,ఏ.ఎస్సై మహబూబ్ బాషా, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు నోరు అదుపు లో పెట్టుకుని మాట్లాడు

## బొల్లా నరసింహారావు -తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు.

**పామూరు, పెన్ పవర్, జనవరి 31**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై సభ్య సమాజం తలదించుకునే రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అంబటి రాంబాబు వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. రాజకీయ నాయకుని ముసుగులో ఉండి ఇటువంటి వారు వైసీపీలో ఎందరో ఉన్నారని, పథకం ప్రకారం కుట్రపూరితంగా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. తీవ్ర అసభ్యకర పదజాలంతో మదమెక్కి మాట్లాడిన అంబటి రాంబాబును, ఇతనికి అండగా ఉంటున్న వైసీపీని భూస్థాపితం చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఏడు పదుల వయస్సులో నవ్యాంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారన్నారు. ఆయనపై ఇలా మాట్లాడటం చూస్తుంటే చాలా బాధ కలుగుతుందన్నారు. రాజకీయ నాయకుని వేష ధారణలో ప్రజాసేవ ముసుగు తొడుక్కున్న అంబటి రాంబాబు లాంటి చీడపురుగుల నియంత్రణ కోసం చట్టాలను సవరించాలని, పబ్లిసిటీ కోసం ఎలా పడితే అలా మాట్లాడే వారిని నియంత్రించాల్సిన అంతైనా ఉందని బొల్లా నరసింహారావు అన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపిడిఓ



**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 31**


మండలంలోని వద్దిమడుగు,గార్లదిన్నె గ్రామ పంచాయతీలను ఎంపిడిఓ ఈశ్వరమ్మ శనివారం సందర్శించి పారిశుధ్య పనులు, సచివాలయాల పనితీరు, పాఠశాలల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులు కాగితాలకే పరిమితమవకుండా ఉండాలని అధికారులకు సూచించారు.పారిశుధ్య పనులు,పింఛన్లకు సంబంధించి వచ్చే కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,ప్రతి కాల్‌కు సకాలంలో స్పందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సచివాలయాల్లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతిని పరిశీలించి సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం వెలుగొండ డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి పనుల నాణ్యతపై ఆరా తీశారు.మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారమే ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంట పంచాయతీ అభివృద్ధి అధికారులు లక్ష్మమ్మ,ఖాసీంవలి,కళ్యాణి పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు క్షమాపణలు చెప్పాలి- బొబ్బూరి రమేష్

**సి ఎస్ పురం, పెన్ పవర్ జనవరి 31**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ శనివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత అనుచితమైనవిగా, బాధ్యతారహితంగా ఉన్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై బూతు మాటలతో దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం రాజకీయ హుందాతనానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నప్పటికీ, రాజకీయాల్లో విమర్శలు హద్దులు దాటితే ప్రజలు ఏ మాత్రం సహించరని హెచ్చరించారు వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు సమంజసం కాదని రమేష్ స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని ఆయన అన్నారు. వైసీపీ నాయకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బహిరంగసమాపణలు చెప్పాలని బొబ్బూరి రమేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిడిపి శ్రేణులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసనలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర రాజకీయాల్లో సంయమనం, బాధ్యత అవసరమని, నేతలు మాటలలో మర్యాద పాటించాలని ఆయన సూచించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండిస్తూ పార్టీ నాయకత్వానికి తమ మద్దతు ప్రకటించారు.

## బొప్పరాజును మర్యాదపూర్వకంగా కలసిన తహసిల్దార్ కృష్ణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జనవరి 31**

రాష్ట్ర అమరావతి జేఏసీ, ఏపీ ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ను మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి కలుసుకున్నారు. శనివారం నాడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తన స్వగ్రామమైన తర్లపాడు కు వెళ్తూ, మార్గమధ్యంలోని పొదిలిలో కొద్దిసేపు ఆగారు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ కృష్ణారెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బొప్పరాజు కు తహసిల్దార్ కృష్ణారెడ్డి పుష్ప గుచ్చం అంద చేశారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూల వైఖరి చూపిస్తుందన్నారు. బొప్పరాజును కలసిన వారిలో తహసిల్దార్ కృష్ణారెడ్డి తో పాటు వి ఆర్ ఓ ల సంఘం నాయకులు కే జానయ్య, కిలారి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## గ్రూప్ 2 పరీక్షలలో ప్రతిభ కనపరిచిన రైతుబిడ్డ ఉమామహేశ్వరి

**పెద్ద దోర్నాల, పెన్ పవర్ జనవరి 31**



మండల పరిధిలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన తిరుమల శెట్టి సుబ్బయ్య పోలమ్మ లా కుమార్తె తిరుమల శెట్టి ఉమామహేశ్వరి ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 పరీక్షలలో తమ ప్రతిభను చాటారు. వివరాలలోనికి వెళితే తిరుమల శెట్టి ఉమామహేశ్వరి ఒకటవ తరగతి నుండి డిగ్రీ స్థాయి వరకు దోర్నాల మండల పరిధిలోనే విద్యాభ్యాసం కొనసాగించి అనంతరం పోస్ట్ గ్రాడ్యుయేషన్ గుంటూరులో చదవడం జరిగింది. గతములో సచివాలయ పంచాయతీ కార్యదర్శి గా ఎంపికై సుద్ధకురవతాండ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ గ్రూప్ 2 పరీక్షలకు ప్రిపేర్ అయి ప్రతిభ కనపరచడంతో అమరావతిలోని సచివాలయంలో ఏఎస్ఓగా పోస్టు సాధించడం జరిగింది. దీంతో గ్రామంలోని పలువురు ఆమె ప్రతిభను కొనియాడుతూ ఉమామహేశ్వరిని వారి తల్లిదండ్రులను అభినందించారు. మారుమూల గ్రామములో ప్రతిభ కనబరిచిన ఉమామహేశ్వరి తమ గ్రామానికి భవిష్యత్తు తరాల విద్యార్థులకు మార్గదర్శకురాలని గ్రామస్తులు తెలిపారు.

# అందరి సహకారంతో ప్రమాదరహిత ప్రకాశం జిల్లా

### - ప్రకాశం జిల్లా ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల - ముగిసిన జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు

### - పాల్గొన్న నగర మేయర్ గంగాడ సుజాత,ఒడా చైర్మన్ షేక్ రియాజ్

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 31**

జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 2026 లో భాగంగా శనివారం జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు ముగింపు ఉత్సవాలు ఒంగోలులోని రైస్ కాలేజీలో ఉపరవాణా కమిషనర్ ఆర్. సుశీల అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగాడ సుజాత నగర మేయర్, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, డిఆర్ఓ చిన ఓబులేసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరవాణా కమిషనర్ ఆర్ సుశీల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జనవరి 01 నుండి 31 వరకు రోజువారీగా రహదారి భద్రత కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహించినట్లు తెలిపారు. రహదారి భద్రత మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు వాహన చోదకులకు ప్రజలకు మోటార్ వెహికల్ చట్ట నిబంధనల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి పౌరుడు రహదారి భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఈ కార్యక్రమం ద్వారా వేలాది మందికి అవగాహన కల్పించామని, అదేవిధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు సుశీల పేర్కొన్నారు. అధికారులు ప్రజలు పాలకుల సహకారంతో ప్రకాశం జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు కూడా వాహనాలు నడుపునప్పుడు హెల్మెట్ ధరించాలని త్రిబుల్ రైడింగ్ చేయకూడదని ఓవర్ స్పీడ్ తో ద్విచక్ర వాహనమును నడపరాదని, అలాగే కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని రహదారి భద్రత



నియమాలను పాటించాలని సూచించారు. కార్లు నడుపునప్పుడు కచ్చితంగా సీటు బెల్టు ధరించి వాహనం నడపవాలని సూచించారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ రహదారి నియమాలను ఖచ్చితముగా పాటించాలని అధిక వేగంతో వాహనం నడపరాదని డ్రైవింగ్ చేసినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఒడా చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు జరిగిన రహదారి భద్రతా మాసోత్సవాలు వేలాదిమంది వాహన చోదకులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రమాదరహిత ప్రకాశం జిల్లా గా



వాహన చోదకులు తమ వంతు ప్రయత్నం చేసేలా పోలీసులు, రవాణా శాఖ, ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. డిఆర్ఓ చిన ఓబులేసు మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచనలు ఇచ్చారు. డిఎంహెచ్వో, ఎస్.ఇ. ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ పిడి అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలను పాటించడం వల్ల కచ్చితంగా ప్రమాదాలను అరికట్టవచ్చునని అన్నారు. జరిగినది.క్విస్, రైస్, పేస్, హర్షిణి, సరస్వతి కాలేజి విద్యార్థులకు వారి సిబ్బందికి మెరిట్ సర్టిఫికెట్లు, ఆర్టీసి డ్రైవర్లకు, కాలేజి బస్సుల డ్రైవర్లకు మెమొంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, నేషనల్ హైవేస్ అధికారులు, డిస్టిక్ మెడికల్ హెల్త్ శాఖ సిబ్బంది, హోంగార్డ్స్, 300 మంది విద్యార్థులు, 100 డ్రైవర్లు పాల్గొన్నారు.

## గిద్దలూరు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలి -విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల సమీక్షా సమావేశం..**





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 31**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం మధ్యాహ్నం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం నియోజకవర్గ అభివృద్ధిలో కీలక అడుగుగా నిలిచింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. ఈ సమావేశంలో ముఖ్యంగా లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని, నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లో-వోల్టేజ్. దీనివల్ల గృహోపకరణాలు పాడైపోవడమే కాకుండా, రాత్రి సమయాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిని అధిగమించడానికి అవసరమైన అదనపు లైన్లు , కెపాసిటర్ల ఏర్పాటు పై చర్చించారు. రైతులకు సాగునీరు అందడంలో విద్యుత్ కొరత ఉండకూడదని అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే కొత్త ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయాలని కోరారు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు నాణ్యమైన విద్యుత్ అందేలా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆదేశించారు. నియోజకవర్గంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా, పాత సబ్ స్టేషన్ల పై భారం తగ్గించేందుకు కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం అత్యవసరమని చర్చించారు. ఇందుకోసం ప్రతిపాదించిన స్థలాలు, నిధుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఏ పి సి పి డి సి ఎల్ ఎస్.ఈ కట్టా వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో ఎస్.ఈ రాజగోపాల్ నాయుడు, ఈ.ఇ కిషోర్ కుమార్, కృష్ణారెడ్డి, డీఇఇ మేకల రవిశంకర్, ఈ.ఈ నాగేశ్వర రావు, కన్స్ట్రక్షన్ డీ.ఇ.ఇ సత్యనారాయణ, కన్స్ట్రక్షన్ ఈ.ఇ నాగేశ్వరరావు, కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ ఈ.ఈ రమేష్, గిద్దలూరు, కంభం డీఈ లు శేషగిరిరావు, శ్రీనివాసరెడ్డి, ట్రాన్స్ కో ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## వీరేపల్లి ఏపీ మోడల్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవం.

### అలరించిన చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు.

### విద్యాకమిటీ చైర్మన్ టీ.ప్రభాకర్ కు ఘన సన్మానం.



**ఉలవపాడు, పెన్ పవర్, జనవరి 31:**

మండలంలోని వీరేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ఏ.పీ మోడల్ స్కూల్ నందు 2025--26 విద్యా సంవత్సరమునకు సంబంధించి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. వివిధ రకాల రంగు కాగితాలతో, పూల అలంకారంతో పాఠశాల ముస్తాబుఅవ్వగా , చిన్నారులు నూతన వస్త్రాలతో తమ పాఠశాల వార్షికోత్సవానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. ఈ వేడుకలకు వివిధ విద్యాసంస్థల హెడ్‌మాస్టర్లు, ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు అతిథులుగా హాజరవ్వగా, వారికి పాఠశాల విద్య కమిటీ చైర్మన్ టి.ప్రభాకరరావు సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యతో పాటు సంస్కృతి, క్రమశిక్షణ, సృజనాత్మకత విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమని వారు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ తాటితోటి ప్రభాకరరావు ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులను అతిథులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా శ్రీనివాస్ (హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, కరేడు), సలీం (హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, పెదపట్టపులెం), జనార్ధన్ రావు (హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, చాకిచర్ల), లక్ష్మోజి (హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, రామాయపట్నం), సుబ్బారావు (హెడ్‌మాస్టర్, జెడ్పీహెచ్ఎస్, భీమవరం), బ్రహ్మయ్య (హెడ్‌మాస్టర్, ఎంపిపిఎస్, వీరేపల్లి), ఆదినారాయణ (డిపో మేనేజర్, ఏపీఎస్ఆర్టీసీ, కావలి) మరియు రామకృష్ణ (సూపరింటెండెంట్--ట్రాఫిక్, ఏపీఎస్ఆర్టీసీ, కావలి డిపో) స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్య ఒక ఆయుధం.

**బసిరెడ్డిపాలెం హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవం**

**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 31**

ఉన్నత విద్యతను విద్యార్థులు అభ్యసించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చునని, విద్య ఒక ఆయుధం వంటిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపులూరి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బసిరెడ్డిపాలెం నందు శనివారం సరస్వతీ పూజతో ప్రారంభించి, పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్య క్రమంలో ఉత్సహాంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు కాపులూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మధ్యాహ్నం బోజన అనంతరం పాఠశాల వార్షికోత్సవం ప్రారంభమైనది. పాఠశాల నివేదికను హెచ్ఎం కాపులూరి వెంకటేశ్వర్లు చదివి వినిపించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్యేక అతిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి విద్య ఒక ఆయుధం అని, విద్య పేదరికం నుండి బయటపడేలా చేస్తోందని, చదువు, నైతిక విలువలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు తమ కలలను నిజం చేసుకుని, సమాజానికి మేలు చేయగలరన్నారు. ఉన్నత చదువులు మెరుగైన ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తాయని,



విమర్శనాత్మకంగా ఆలోచించేలా చేసి, సొంత నిర్ణయాలు తీసుకునే శక్తిని కూడా విద్య ఇస్తుందని వారు అన్నారు. తదనంతరం దాతలకు దృశ్యాలువాతో సన్మానించి, వార్షికోత్సవ జ్ఞాపికను బహుకరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలోవిద్యాకమిటీ చైర్మన్ మాల్యాద్రిరెడ్డి, సర్పంచ్ బసిరెడ్డిపాలెం డేవిడ్, సర్పంచ్ రాళ్ళపాడు శ్రీనివాసులు, ఉప సర్పంచ్ బసిరెడ్డిపాలెం విఠల్ రెడ్డి, పాటశాల పూర్వపు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మరియు భోజనదాత గ్రామ ఎంపీటీసీ బొందల ప్రభాకర్ గారి తల్లిగారు, చెంచిరెడ్డిపాలెం గ్రామస్థులు దాత ఎర్రబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందజేసిన మారెళ్ళ రవికుమార్

**సి ఎస్ పురం, పెన్ పవర్ జనవరి 31**

మండల కేంద్రమైన సి. ఎస్. పురం పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మారెళ్ళ రవికుమార్ - లక్ష్మీనారాయణమ్మ దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని శనివారం టిడిపి నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి చేతుల మీదుగా దేవస్థాన కమిటీకి అందజేశారు పట్టణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన వసతులు కల్పించుటకు అందజేసినట్లు మారెళ్ళ రవికుమార్ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా బోయళ్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి భక్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. మారెళ్ళ రవికుమార్ దంపతుల సేవాభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మారెళ్ళ రవికుమార్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, మాజీ మండల టిడిపి అధ్యక్షులు గ్రంధి హేమ సుందరం, పోకల మాలకొండయ్య, నాయుడు నారాయణ, వెంకట సత్యం, మారెళ్ళ రవికుమార్, గుడిపాటి రామారావు, రేనాటి వెంకటేశ్వర్లు, కత్తులపల్లి తిరుపతిరెడ్డి , దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన శింగయ్యకు ఆత్మీయ వీడ్కోలు

**- ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**







**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 31**

పోలీసు శాఖకు విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ తుమ్మల సింగయ్య శనివారం ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు, కఠిన పరిస్థితులు ఎదుర్కొంటూ పోలీసు ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. పోలీసు విధుల నిర్వహణలో కుటుంబానికి దూరంగా ఉంటూ విధులపట్ల అంకితభావంతో పనిచేశారన్నారు.జిల్లా పోలీస్ శాఖకు వారు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, గతంలో వారు క్యాష్ రివార్డ్స్--20, జీఎస్ఈ--50, సేవాపతకం--1 పొందివున్నారని తెలిపారు. పోలీసు ఉద్యోగంలో సేవలందించేందుకు సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. వారి పట్ల ప్రేమ, ఆప్యాయతతో ఉండాలని సూచించారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని, పోలీసు శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఎస్సై తిరుపతి స్వామి, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మేదరమెట్ల పీహెచ్‌సీలో ఘనంగా రామదాసు ఉద్యోగ విరమణ వేడుక

## హాజరైన రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి -నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులే వ్యవస్థకు బలం: ఎంపీ వై.వి





**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 31:**
కొరిశపాడు మండలం,?మేదరమెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఎల్.డి. కంప్యూటర్ ఆపరేటర్ మోటుపల్లి రామదాసు ఉద్యోగ విరమణ మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి యర్రం. చిన్న పోలిరెడ్డి జ్ఞాపకార్థం, నాటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో ఈ వైద్యశాలను నిర్మించినట్లు గుర్తుచేశారు. మేదరమెట్ల, పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దామన్నారు.

**నలభై ఏళ్ల సేవలు ప్రశంసనీయం - ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి**
రాజకీయాలకు అతీతంగా స్థానిక నాయకులు, ప్రజలు ఈ ఆసుపత్రి అభివృద్ధికి సహకరించడం వల్లే నేడు వైద్యశాల గొప్ప పేరు గడించిందని ఆయన కొనియాడారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు (1985 నుండి 2026 వరకు) నిరంతర సేవలు అందించిన రామదాసును ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. రామదాసు వంటి నిబద్ధత కలిగిన ఉద్యోగులు ఉండటం వల్లే ఈ వైద్యశాల ఇంతటి ప్రఖ్యాతి పొందింది అని పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ?కార్యక్రమంలో పాల్గొన్న ఇతర వక్తలు రామదాసు సుదీర్ఘ సర్వీసును, ఆయన పనితీరును ప్రశంసించారు. అనంతరం రామదాసు దంపతులను వై.వి. సుబ్బారెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ యర్రం భద్రారెడ్డి, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, రిటైర్డ్ ఆర్జేడీ దేవపాలన, మేదరమెట్ల, గాజులపాలెం, తిమ్మాయిపాలెం, కొరిశపాడు, ప్రసంగలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్యసిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు రవాణా పరంగా మెరుగైన సేవలు అందించాలి

### ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జనవరి 31**
ప్రజలకు రవాణా పరంగా మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ నెల్లూరు రీజనల్ చైర్మన్ ఎస్. సురేష్ రెడ్డి ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన పొదిలి ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ చైర్మన్ సురేష్ రెడ్డి బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించి, అవసరమైన సలహాలు సూచనలు అందించారు. అలాగే ప్రయాణికులకు త్రాగునీటి సౌకర్యం అందించేందుకు శుద్ధ జల ప్లాంట్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. అలాగే స్త్రీ శక్తి పథకంపై ప్రయాణికుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బస్టాండులో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాల గురించి రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి ఆరా తీశారు. ప్లాట్ ఫామ్ పై విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేదని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిపో మేనేజర్ శంకర్రావును ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్టీసీ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని చెప్పారు. త్వరలో ఎలక్ట్రికల్ బస్సులు వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి చెప్పారు. రీజినల్ చైర్మన్ సురేష్ రెడ్డి వెంట డిపో మేనేజర్ శంకరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహించే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తప్పవు: డీపీఓ వెంకటేశ్వరరావు

## సంతమాగులూరు మండలంలో కేవలం 20 శాతం పన్నుల వసూలుపై ఆగ్రహం

**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 31:**
'స్వర్ణ పంచాయతీ స్వచ్ఛ పంచాయతీ' కార్యక్రమంలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు శనివారం సంతమాగులూరు మండలంలో పర్యటించారు. మండలంలోని పుట్టవారిపాలెం, ఏల్చూరు గ్రామంలో పర్యటించిన ఆయన, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్లపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అదేవిధంగా, పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నం అవుతున్న గ్రీన్ అంబాసిడర్లకు ప్రతి నెలా వేతనాలు తప్పనిసరిగా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

**పన్నుల వసూళ్లలో వెనుకబాటుపై అసహనం**
సంతమాగులూరు మండలంలో ఇప్పటివరకు కేవలం 20 శాతం మాత్రమే ఇంటి పన్నుల వసూళ్లు జరగడంపై డీపీఓ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మిగిలిన పన్నులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి పన్నుల వసూళ్లే కీలకమని, ఈ విషయంలో ఎటువంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో స్థానిక పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూపై కూటమి ప్రభుత్వం ఘోర అపచారాలు పరిహార పూజలు





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 31**
భక్తుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా కూటమి ప్రభుత్వం తిరుమల లడ్డుపై విష ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని గిద్దలూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.పి. నాగార్జున రెడ్డి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతపై అనవసరమైన అనుమానాలు రేకెత్తించడం అత్యంత బాధాకరమన్నారు . రాజకీయ లాభాల కోసం దైవ సంబంధిత అంశాలను వివాదాస్పదం చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడమే కాకుండా, సనాతన ధర్మంపై దాడి చేసినట్లేనని ధ్వజమెత్తారు. ప్రత్యేకంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయని, తిరుమల లడ్డూ వ్యవహారంలో వాస్తవాలు పక్కనపెట్టి అపప్రచారం చేయడం సరికాదని నాగార్జున రెడ్డి అన్నారు. ఇటువంటి చర్యలకు పరిహారంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భూమా నరసింహా రెడ్డి, పార్టీ కన్వీనర్లు మానం బాలి రెడ్డి, బత్తెం ఓబుల్ రావు,, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి, స్వామి నామస్మరణలతో మార్మోగింది. నాయకులు మాట్లాడుతూ, తిరుమల లడ్డూ అనేది కేవలం ఒక ప్రసాదం మాత్రమే కాదని, కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. దాని పవిత్రతపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అపప్రచారాలు కొనసాగితే ప్రజా ఉద్యమంగా మార్చి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. మొత్తంగా ఈ పరిహార పూజా కార్యక్రమం ద్వారా భక్తుల విశ్వాసాన్ని కాపాడాలనే సంకల్పాన్ని పార్టీ నాయకులు మరోసారి స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ పవిత్రతపై జరుగుతున్న రాజకీయ దుష్ప్రచారానికి ఇది గట్టి ప్రతిఘటనగా వారు అభివర్ణించారు.

# సొంత నిధులతో పశువైద్యశాల నిర్మాణం ఎంపీ వై.వి. సుబ్బారెడ్డి

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 25 లక్షలతో భవన నిర్మాణం -ప్రభుత్వానికి అప్పగించిన ఎంపీ



**అద్దంకి ఆర్సి ఇంచార్జి, పెన్ పవర్, జనవరి 31**
కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామంలో శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల స్థానంలో, తన సొంత నిధులతో నిర్మించిన నూతన భవనాలను రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి శనివారం ప్రారంభించి, ప్రభుత్వానికి అప్పగించారు. నాబార్డ్ సహకారంతో పాటు, తన సొంత సొమ్ము సుమారు రూ. 25 లక్షలు ఖర్చు చేసి ఈ పశువైద్యశాలను ఆయన నిర్మించారు. ?ఈ సందర్భంగా నూతన వైద్యశాల పత్రాలను ప్రభుత్వ అధికారులు ఏడీఏహెచ్ బ్రహ్మయ్య, పశువైద్యాధికారులు సైదయ్య, రాంబాబులకు ఎంపీ అందజేశారు. అనంతరం వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులైన యర్రం. చినపోలిరెడ్డి, పిచ్చమ్మల జ్ఞాపకార్థం ఈ వైద్యశాలను నిర్మించినట్లు తెలిపారు. ఈ అత్యాధునిక వైద్యశాల సేవలను మేదరమెట్ల గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఎం.పీ నిధులు రూ. 30 లక్షలతో నిర్మించిన నూతన శ్మశానవాటికను ఎంపీ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ సోదరుడు వై.వి. భద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ బోనిగల. ఎలీసమ్మ, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కోయి. అంకారవు, యర్రం. రత్నారెడ్డి, మాజీ సర్పంచులు జజ్జర,ఇతర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోవాలి...

## విలువలతో కూడిన రాతలే జర్నలిజానికి గౌరవం -దోమకాల వెంకటేశ్వర్లు.

**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 31**
అసత్య ఆరోపణలు, ఆధారంలేని కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకొని, విలువలతో కూడిన రాతలు రాయాలని పుల్లల చెరువు మండల వైసీపీ కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు అన్నారు. రాజకీయ లబ్ధి కోసం పవిత్ర సంస్థలపై బురద జల్లే ప్రయత్నాలు జర్నలిజానికి తీరని మచ్చని ఆయన వ్యాఖ్యానించారు. పుల్లల చెరువు మండలం ఐటీ వరం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. తిరుపతి లడ్డూలో కల్తీ ఉందంటూ టీడీపీ అధినేత ముఖ్య మంత్రి చంద్రబాబు, జనసేన నాయకుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన అసత్య ప్రచారాలకు కళ్ళు తెరిపించినందుకు, అలాగే ఆ అంశంపై సిట్ అధికారులు స్పష్టత ఇవ్వడంతో ఈ మొక్కు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తిరుపతి లడ్డూలో ఎలాంటి కల్తీ లేదని సిట్ అధికారుల బృందం స్పష్టంగా తేల్చి చెప్పింది. అయినప్పటికీ టీడీపీ అనుబంధ పత్రికలు, సోషల్ మీడియా వేదికలు ఆ తీర్పును పక్కనపెట్టి వైసీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయి. ఇది పూర్తిగా ప్రజలను మభ్యపెట్టే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం వంటి కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన సంస్థపై అపోహలు సృష్టించడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని చూడటం అత్యంత దుర్మార్గమైన రాజకీయమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో మీడియాకు ఉన్న బాధ్యతను విస్మరించి, తప్పుడు కథనాలు ప్రచారం చేయడం ద్వారా



సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక, మత భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు టీడీపీ ప్రభుత్వం చేస్తున్నదని దోమకాల వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. నిజాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడమే జర్నలిజం ధర్మమని, కోర్టు తీర్పులను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన రాతలు రాయాలని ఆయన పిలుపునిచ్చారు. అసత్య ప్రచారాలకు భయపడకుండా, ప్రజల పక్షాన వైసీపీ నిలబడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొర్లకుంట జానకి రఘు, చాపల మడుగు సర్పంచ్ సత్తి రెడ్డి, పుల్లల చెరువు మండల యూత్ అధ్యక్షుడు కంచర్ల దినేష్,మల్లపాలెం సర్పంచ్ రమణ రెడ్డి,పుల్లల చెరువు మండల వైసీపీ నాయకులు తంగిరాల చరణ్ రెడ్డి, నాసర్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకో



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 31**
కొవ్వుపట్టి బలుపుతో వైస్సార్సీపీ నేత అంబటి రాంబాబు రాష్ట్ర ప్రజల ప్రేమాబిమానాలు అందుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన బుద్ది చెబుతామని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం ముఖ్యమంత్రి పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై అంబేద్కర్ బొమ్మ సెంటర్లో రాంబాబు దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి వస్తున్నా ఆదరణ చూడలేక ఆంబోతు రాంబాబుకు మతి భ్రమించిందని, మహిళలను కించపరిచి మాట్లాడుతున్న ఆంబోతు రాంబాబుకు మహిళలే చీపుర్లతో కొట్టి, చెప్పులతో ఊరిగిస్తారని అన్నారు. అంబటి రాంబాబు ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున, గోళ్ళ సుబ్బారావు,మైనారిటీ నాయకులు షేక్ మస్తాన్ వలి, షేక్ ఇస్మాయిల్, రామకృష్ణ,పి, కిషోర్,బొందిలి కిషోర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 4న రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ పర్యటన

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 31**



రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ ఫిబ్రవరి నెల 4వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు నేడొక ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెల 4వ తేదీన ఉదయం 8.00 గంటలకు నెల్లూరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి ఒంగోలు కు చేరుకొని ఉదయం 11-00 గంటలకు ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల బడ్జెట్ అంచనాలపై సమీక్షిస్తారు. అనంతరం విజయవాడకు బయలుదేరి వెళతారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# జెండర్ వివక్షను విడనాడాలి




**గిద్దలూరు, పెన్ పవర్ జనవరి 31**
కుటుంబంలో,సమాజంలో జెండర్ (లింగ) వివక్షను విడనాడి ఆడవారిని మగవారితో సమానంగా చూడాలని రాచర్ల మండల వెలుగు ఏపీఎం కొత్తిమీర నరేష్ అన్నారు. జెండర్ సోషల్ యాక్షన్ కమిటీ, హెల్త్ సబ్ కమిటీ సభ్యులకు శనివారం రాచర్ల వెలుగు కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడం అందరి బాధ్యతగా భావించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన జెండర్ సమస్యల పరిష్కారానికి సబ్ కమిటీల సభ్యులు కృషి చేయాలన్నారు. శిక్షణ అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ సిహెచ్ రాజేశ్వరి, గిద్దలూరు క్లస్టర్ లీగల్ కో ఆర్డినేటర్ కె. రంగనాయకులు,మండల సమాఖ్య ప్రతినిధులు దండు విజయలక్ష్మి,ఈర్నపాటి నిర్మల వెలుగు క్లస్టర్ సి.సి లు పి. వెంకటయ్య, ఎన్. కృష్ణయ్య, అకౌంటెంట్ రాజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఇరిగేషన్ ఆఫీసర్ డి వరలక్ష్మి





**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 31**
పొన్నలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఇరిగేషన్ ఆఫీసర్ డి వరలక్ష్మి శనివారం నాడు తనిఖీ చేశారు. పాఠశాలలో అమలు జరుగుతున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ఎలా జరుగుతుందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులందరూ నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కష్టపడి చదవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులతో ప్రత్యేకంగా చర్చించి వారిని ప్రోత్సహించారు. అలాగే ఉపాధ్యాయులకు కూడా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ అందరూ ఉత్తిర్నులు అయ్యే విధంగా ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా గరిష్టంగా 590 మార్కుల లక్ష్యసాధనకు ప్రయత్నించాలని ఉపాధ్యాయులకి సూచించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మధ్యాహ్న భోజనం రుచి చూడటం జరిగింది. టాయిలెట్లు మొదలైన వాటిని పరిశీలించారు. పాఠశాలకి అవసరమైన సహకారం అందిస్తామని తెలియజేశారు. పాఠశాల పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం పాఠశాల విద్యార్దిని విద్యార్థులతో కుష్టి వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ పి. సుజాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వెంకటేశ్వరరావు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతీపౌరుని పాత్ర అత్యంత కీలకం -ఎస్సై వి.వెంకట్రావు



**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 31**

రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతీపౌరుని పాత్ర అత్యంత కీలకమని స్థానిక ఎస్సై వి.వెంకట్రావు తెలిపారు. మండలంలోని గుండ్లపాలెం అడ్డరోడ్డు వద్ద ఎస్సై వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. అతివేగంగా, మద్యం సేవించి, మొబైల్ ఉపయోగించి వాహనాలు నడపవద్దని ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ భద్రతతో పాటు పాదచారులు, వృద్ధులకు, పిల్లల భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మీరు నిర్లక్ష్యంతో చేసే డ్రైవింగ్ మీ కుటుంబంలో విషాదాన్ని నింపుతుందని, ముఖ్యంగా యువత దీనిని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. అదేవిధముగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, అది ప్రమాదకరమని, అలా ఎవరైనా ఇస్తే, వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు వారి తల్లిదండ్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనబడునని ఎస్సై వెంకట్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు అగ్రికల్చర్ కళాశాలలో క్షేత్ర పరిశీలన కార్యక్రమం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జనవరి 31**

కదిరి బాబురావు అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన క్షేత్ర పరిశీలన కార్యక్రమంలో భాగంగా కూరగాయలు, పండ్ల మొక్కలు, పూల మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల పెంపకం విధానాలు, నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన సాంకేతిక పద్ధతులపై అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కూరగాయలు, పండ్ల తోటల నిర్వహణ, పూల మొక్కల సంరక్షణ, రోగ నివారణ చర్యలు, ఆధునిక సాగు పద్ధతులు వంటి అంశాలపై వివరంగా వివరిస్తూ, ప్రాయోగికంగా నేర్చుకోవడం ద్వారా వ్యవసాయ రంగంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అధ్యాపకులు సూచించారు. అలాగే విద్యార్థులు వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలపై దృష్టి సారించాలని, రైతులకు ఉపయోగపడే విధంగా తమ జ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రాయోగిక అనుభవం పెరిగిందని, భవిష్యత్ లో వ్యవసాయ-హార్టికల్చర్ రంగాల్లో నైపుణ్యం సాధించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన కళ్యాణ మండపాన్ని సందర్శించిన దద్దాల



**పామూరు, పెన్ పవర్, జనవరి 31**

కనిగిరి పట్టణం గార్లపేట రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండ జరుగుతున్న పనలను పార్టీ నాయకులతో కలిసి శనివారం కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులను కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జనవరి 31**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ , కోవిలంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి సూచనలతో శనివారం కోవిలంపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు కేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, నారాయణస్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, సంధలూరి బాల కాశయ్య, డోల తిరుపతి నారాయణ లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సొక్క కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామస్తులు సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కందుకూరులో పండుగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

-ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేసిన మంత్రి ఆనం -86 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన

-కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ రాజాబాబు







**కందుకూరు పెన్ పవర్, జనవరి 31:**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం కందుకూరు పట్టణంలో పండుగలా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. పట్టణంలోని కోవూరు రోడ్డులో 4, 32వ వార్డులోని విజయనగర్ కాలనీ, 4వ వార్డు లోని బొగ్గుల సంఘం ఎస్టీ కాలనీలో పింఛన్లు ఇళ్ళకు వెళ్లి అందించారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర, ప్రకాశం కలెక్టర్ రాజాబాబు, సబ్ కలెక్టర్ హిమవంశి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వృద్ధులకు , దివ్యాంగులకు పెన్షన్లు అందజేసి ఆప్యాయంగా పలకరించారు. ప్రతినెలా ఒకటో తేదీ పింఛన్ వస్తుందా, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అవ్వాతాతలను యోగక్షేమాలు విచారించారు. ఈ సందర్భంగా పెన్షన్లు అందుకున్న వారు బదులిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమ పెద్ద కొడుకులా బాగోగులు చూసుకోవటం సంతోషంగా ఉందన్నారు. పెంచి ఇస్తున్న పింఛన్ డబ్బులతో ఇబ్బంది లేకుండా జీవనం గడుపుతున్నామని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలు అమలుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వారితో అన్నారు. వృద్ధులు ఎవరి మీద



ఆధారపడకుండా జీవించాలన్న మంచి ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ మొత్తాన్ని పెంచి ఇస్తున్నట్లు చెప్పారు. తమ మంచి ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. అంతకుముందు మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఇతర నాయకులు అధికారులకు స్థానిక టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి సహా పలువురు నేతలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చేరుకోగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారికి పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు.

**సీసీ రోడ్డుకు శంకుస్థాపనలి..:** అనంతరం టిడ్కో కాలనీ సమీపంలో 86.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి , ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ఇతర నాయకులకు స్థానిక మున్సిపల్ కమిషనర్ అనూష ఆధ్వర్యంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, 32 వ వార్డు అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ, 4వ అధ్యక్షుడు చల్లా మహేంద్ర పార్టీ నాయకులు నార్నె రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు, పోకూరి రాంబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ సలాం, సోమినేని రవీంద్ర, గల్లా శ్రీనివాసరావు, గుల్లా సుధాకర్, కూనం నరేంద్ర, షేక్ రఫీ, మేడా మల్లికార్జున, ముచ్చు వేణు, పసుపులేటి రమణయ్య, ముప్పవరపు వేణు, మర్రిపూడి శ్రీనివాసరావు, మర్రిపూడి మహేంద్ర, కళ్యాణ్, రాయపాటి శ్రీనివాసరావు, కల్లూరి శైలజ, ముచ్చు లక్ష్మీరాజ్యం, అత్తంటి శివకృష్ణ, గుమ్మ శివ, మచ్చ మనోహర్, ఉన్నం కొండలరావు, మాదాల మాల్యాద్రి, అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం భక్తుల మనోభావాలకు భంగం కలిగించే తిరుమల లడ్డు తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి



**పెద్దదోర్నాల పెన్ పవర్ పెన్ పవర్ జనవరి 31**

కూటమి ప్రభుత్వం భక్తుల మనోభావాలకు భంగం కలిగించే తిరుమలలో లడ్డు తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి అన్నారు. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయక్షకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ. తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అని అన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రమైన తిరుపతి లడ్డులో జంతువుల కలిసిందని రాష్ట్ర కూటమి ప్రభుత్వం విషప్రచారం చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసేందుకు కుట్ర చేసిందని,హిందువులు అత్యంత పవిత్రప్రదంగా భావించే తిరుపతి మహా ప్రసాదమైన లడ్డును తమ రాజకీయ లబ్ధికోసంకుతంత్రం చేయడం దేవుడు క్షమించదని అన్నారు. ప్రభుత్వ విచారణ సంస్థలు విచారణ చేసి కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో స్పష్టం చేయడం జరిగిందని,కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలనుకూటమి ప్రభుత్వం, నాయకులు గాయపరుస్తున్నారని, వారికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వాణిజ్య విభాగం అధ్యక్షులు రావికింది రామారావు నియోజకవర్గ అధ్యక్షులు షేక్ షేక్షావలి అల్లు రామ భూపాల్ రెడ్డి వైస్సార్సీ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల రద్దు ఉద్యోగులు ఉపాధ్యాయులకు నష్టం




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 31**

కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా రూపొందించడం వల్ల కార్మికులే కాకుండా, ఉద్యోగులు, ఉపాధ్యాయులు భవిష్యత్ లో తీవ్రంగా నష్టపోతారని యూటీఫ్ సీనియర్ నాయకులు మిగడవెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉద్యోగ ఉపాధ్యాయ హక్కులసాధన కోసం ఫిబ్రవరి 12న జరిగేసార్వత్రిక సమ్మెకు యూటీఫ్ కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.1947తర్వాత పోరాడి సాధించుకున్న1948 కనీస వేతనాల చట్టం, 1961లొ సాధించుకున్న సమాన పనికి సమాన వేతన చట్టం,1965లొ సాధించుకున్న బోనస్ చెల్లింపు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎలా మేలు జరుగుతుందని అన్నారు.బోనస్ అంటే వాయిదాపడిన వేతనమని జస్టిస్ కృష్ణయ్య తీర్పుచెప్పిన తర్వాత బోనస్ ఇస్తున్నారని అన్నారు.ఉద్యోగులకు ఈయస్ఐ1948 చట్టం,1952లొ సాధించుకున్న ఈపియఫ్ చట్టం,1961లొ మహిళ ఉద్యోగులప్రసూతి ప్రయోజనచట్టం,1972 నాటి గ్రాట్యూటీ చెల్లింపు చట్టాలను రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు.కేంద్రం 2004ఉద్యోగాలలో చేరిన వారికిసి పి యస్ పెన్షన్ పథకం పెడితే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని అన్నారు. 12వ తేదీన జరుగు యూ టీ యఫ్ పిలుపు మేరకు అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలొ రాష్ట్ర కౌన్సిలర్ పబ్బిశెట్టి రవికుమార్, ఉపాధ్యక్షులు ఆర్,ఈసా నాయక్,ప్రధాన కార్యదర్శి డి,మల్లికార్జున రెడ్డి,సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర కార్యదర్శి యం, వేంకటేశ్వరరెడ్డి,యం శ్యాం రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ.

### బొల్లా, మెంటా చేతుల మీదుగా సామాజిక పింఛన్ల పంపిణీ



**పామూరు, పెన్ పవర్, జనవరి 31.**

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, మండల యువత అధ్యక్షులు మెంట నరసింహారావు పాల్గొని, లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, సామాజిక పింఛన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలు పెంచి అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వితంతు పింఛన్లు, వికలాంగుల పింఛన్లు, వృద్ధాప్య పింఛన్లు, కళాకారుల పింఛన్లు, అనారోగ్య బాధితులకు సంబంధించిన పింఛన్లను తెదేపా మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, మండల యువత అధ్యక్షులు మెంట నరసింహారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది. పింఛన్ పొందిన లబ్ధిదారులు ప్రభుత్వం తమ కష్టాలను గుర్తించి ముందస్తుగా పింఛన్ పంపిణీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి కి మరియు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు సరిపడా యూరియా నిలువలు ఉన్నాయి

### వ్యవసాయ సహాయ సంచాలకులు జైలుబుద్దీన్





**పామూరు, పెన్ పవర్, జనవరి 31**

మండల పరిధిలోని రైతు సేవ కేంద్రాలలో ప్రస్తుతనికి 45 మెట్రిక్ టన్నుల యూరియా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పది మెట్రిక్ టన్నులు ప్రవేట్ డీలర్ల వద్ద 90 మెట్రిక్ టన్నులు నిల్వలు ఉన్నాయని వ్యవసాయ సహాయ సంచాలకులు జైలుబుద్దీన్ అన్నారు. శనివారం వ్యవసాయ సహాయ సంచాలకులు జైలుబ్దీన్, మండల వ్యవసాయ అధికారి టి. అబ్రహం లింకన్ తో కలిసి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, మన గ్రోమోర్ సెంటర్, ముప్పసానికి పెర్టిలైజర్స్, దుకాణాలలోని యూరియా నిలవలను తనిఖీ చేశారు. యూరియా అధిక ధరలకు విక్రయించిన రైతులకు యూరియాతోపాటు వేరే ఎరువులు కొనమని చెప్పిన యూరియా స్టాక్ ఉండి రైతులకు ఇవ్వకపోయినా వారిపై చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ సహాయ సంచాలకులు జైలుబుద్దీన్ హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోపాడు రిజర్వాయర్లో నీరు ఉన్నందున మండలంలోని నుచ్చుపొద, మోపాడు, తూర్పు కట్టకిందపల్లి, బొట్లగూడూరు, కంబాలదిన్నె గ్రామాల రైతులు జనవరి15 తేదీ తర్వాత వరి నాట్లు వేయడం జరిగింది. వరి ప్రస్తుతం 20 రోజుల పంట కావున మొదటి విడతగా యూరియా వేయడం జరుగుతుంది. మండలంలో దాదాపుగా 150 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదన్నారు. రైతులకు సరిపడా యూరియా నిల్వలో ఉన్నాయి. రైతులు ఎలాంటి అపోహలను నమ్మవద్దు. ప్రస్తుతం ఎంత మేరకు అవసరమో అంత యూరియా తీసుకొని వరి పంటలకు వేయాలని అయన కోరారు. అనంతరం పట్టణంలోని రైతు సేవ కేంద్రంలో మండల పరిధిలోని సచివాలయంలో ఉన్న విజయ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులు యూరియా కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే పీఎం కిసాన్, రాయితీ పనిముట్లు ఇతర పథకాలలో లబ్ధి పొందడానికి ప్రతి రైతుకు ఐడి క్రియేట్ చేయాలని అలాగే స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతుకు ఫార్మర్ యాప్ ఇన్స్టాల్ చేయాలని సూచించారు. ఈ పంట మండల పరిధిలో సాగుచేసిన రవి సీజన్లో సాగుచేసిన అన్ని పంటలను ఈ క్రాప్ లో ఫిబ్రవరి 20 తేది కల్లా నమోదు చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జైలుబుద్దీన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# విద్యా వైద్యంతోపాటు వనం కూడా అందరికీ అవసరమే

## -మంత్రి ఆనం రామనారాయణరెడ్డి








**కందుకూరు పెన్ పవర్, జనవరి 31**

విద్య, వైద్యంతో పాటు వనం కూడా నేడు ప్రతి ఒక్కరికీ అవసరమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా సహకారం అందించడం హర్షనీయమన్నారు. శనివారం కందుకూరులోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో, స్కందపురి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ' మియావాకీ ' ఫారెస్ట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ పి.రాజాబాబు, సబ్ కలెక్టర్ హిమ వంశీ, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, మున్సిపల్ కమిషనర్ అనూషలతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి ఆనం మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నగరవనాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 50 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ ప్రాంగణంలో మరిన్ని విద్యాసంస్థలు, నగర వనాలు రావలసిన అవసరం ఉందన్నారు. సామాజిక స్పృహతో, ముందు చూపుతో ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ లక్ష్యసాధనలో ఇలాంటి నగర వనాలు కూడా ఎంతగానో దోహదపడతాయన్నారు. మన చుట్టూ పచ్చదనం ఉండే లక్ష్యంతో అందరూ తమ వంతు బాధ్యత నిర్వహించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ రవిచంద్ర మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకు వ్యక్తిగతంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి రాకూడదన్నారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించే క్రమంలో ప్రభుత్వానికి స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా తోడుగా నిలవాలని కోరారు. కలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ విద్యాభ్యాసంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడంపైనా బాల్యదశ నుంచే ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. నేడు నాటే ఈ మొక్కలు 30 ఏళ్లలో మహా వనంగా మారి భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సబ్ కలెక్టర్ హిమ వంశీ మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి సాధనలో ఇలాంటి నగరవనాలు ఎంతో కీలకం అన్నారు. దివి శివరాం మాట్లాడుతూ అభివృద్ధితో పాటు ఇలాంటి నగర వనాల ద్వారా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్కందపురి సేవా సమితి చైర్మన్ పువ్వాడ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మియావాకీ అంటే ఏమిటి..? ..**

మియావాకీ అనేది జపాన్ కు చెందిన పర్యావరణవేత్త పేరు. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల ఎక్కువ చెట్లు పెంచేలా ప్రయోగం చేసి సఫలీకృతమయ్యారు. వివిధ దేశాలు సైతం ఈ విధానాన్ని అవలంబిస్తున్నాయి. మన రాష్ట్రంలో ఇప్పటివరకు యోగివేమన, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాల్లో మాత్రమే ఈ విధానాన్ని అమలు చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కందుకూరులో చేపట్టారు. వివిధ రకాలైన సుమారు రెండు వేల మొక్కలను విద్యార్థులు నాటారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వీటిని పెంచుతామని పువ్వాడ మౌనిక తెలిపారు.

# గ్రామస్థాయి నుండి వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం చేయాలి



పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 31

గ్రామస్థాయిలో వైఎస్ఆర్సిపి మరింత బలోపేతానికి చేసేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని యడవల్లి యర్రగొండపాలెం శాసనసభ్యులు , వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారి ఆదేశాలు మేరకు గ్రామస్థాయిలో వైస్సార్సీపీ పార్టీని మరింత బలోపేతం చేయుటకు గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా వైస్సార్సీపీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి,గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని,గ్రామస్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.అదేవిధంగా యడవల్లి సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు నిర్మాణాన్ని వివరించారు.పార్టీ ని

మరింత పటిష్టం చేస్తూ,భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎంపీటీసీ పొందుగల మల్లేశ్వరి. చిట్యాల గంగరాజు. మధుసూదన్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తల అభిమానులతో గెలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో జాయింట్ కలెక్టర్



**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 31**

మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా వృద్ధులు,వికలాంగులు,వితంతువులు,ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పింఛన్లు నేరుగా లబ్ధిదారుల చేతుల్లోకి చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నూతన న్యాయ చట్టాలపై అవగాహనా పెంచుకోవాలి

### సి ఐ అజయ్ కుమార్




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 31**

దేశంలో న్యాయ వ్యవస్థ మార్పులు తెచ్చిన నూతన చట్టాలపై ప్రజలందరూ అవగాహనా పెంచుకోవాలని సి ఐ అజయ్ కుమార్ అన్నారు. జిల్లా యస్పి హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకుఎన్టీఆర్ బొమ్మ సెంటర్లో ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం కాలం నాటి చట్టాల స్థానంలో 2024జులై ఒకటి నుండి నూతనచట్టాలను అమలులోకి తెచ్చిందన్నారు. భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష, భారతీయ సాక్ష్యాఅదినియం, అలాగే ప్రస్తుతం ఉన్న ఇండియన్ పినల్ కోడ్,క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ చట్టలలో సవరణలు, చేసి నూతన చట్టాలను అమలులోకి తెచ్చారాన్నారు, ప్రజలు పోలీస్ శాఖతో ఫ్రెండ్లీగా ఉండి సమాజంలో శాంతి స్థాపనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమం లొ యస్ ఐ పి, చౌడయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతుల నవీన్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి

**పామూరు, పెన్ పవర్, జనవరి 31**

కాకినాడ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నేడు ప్రమాణస్వీకారం చేయనున్న జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ తనయుడు జ్యోతుల నవీన్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో కాకినాడ తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్తేజం, మరిన్ని విజయాలు రావడం ఖాయమని అన్నారు.



# అంబటి (ఆంబోతు) రాంబాబు నోరు అదుపులో పెట్టుకో

## - మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

**కందుకూరు పెన్ పవర్, జనవరి 31:**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి అంబటి రాంబాబు నోటికి హద్దు , అదుపు లేకుండా పోయిందని రాష్ట్రానికి మంత్రిగా పనిచేసిన ఆంబోతు ప్రవర్తన సరిగాలేదని కందుకూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం మండిపడ్డారు. ఆంబోతును వదిలితే ఊరు మీద పడ్డట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకులను వెంటబెట్టుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించివేయాలనే ప్రయత్నం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఇష్టానుసారం బూతులు తిడితే చూస్తూ ఊరుకోబోమని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాంబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శివరాం డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేతకి అవమానం జరిగిన చూస్తూ ఉండబోమని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే కార్యకర్తలుగా మేమే రంగంలోకి దిగాల్సి వస్తుందన్నారు. అంబటి రాంబాబు నిజంగా నువ్వు మగాడైతే నువ్వు మీడియాలో మాట్లాడిన మాటలను మీ ఇంటిలో ఉన్న మీ తల్లి , భార్య , కుమార్తె లకు వినిపించి నీ మగతనం నిరూపించుకోవాలని , లేదంటే మీలాంటి దుర్మార్గులను బట్టలు ఊడదీసి నడిరోడ్డు మీద నిలబెట్టాల్సి వస్తుందని శివరాం ఘాటుగా హెచ్చరించారు.

# తిరుమల ప్రసాదానికి చంద్రబాబు చేసింది ఘోర అపచారం

## -ముఖ్యమంత్రి పదవిలో చంద్రబాబు తప్పులు చేశాడు

## -పవిత్ర తిరుమల ప్రసాదాన్ని రాజకీయాలకు వాడుకున్నారు

### -బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, జనవరి 31**

చంద్రబాబు కుట్రల కారణంగా కలిగిన ప్రచారాల వల్ల రాష్ట్ర ప్రజలకు కష్టం నష్టం రాకూడదు, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక భారీ కుట్ర పూర్తిగా బద్దలైంది అని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్దాల పునాదులపై, విష ప్రచారంతో చిచ్చును రాజేసి రాజకీయ లాభాలు పొందాలన్నా చంద్రబాబు నాయుడు రచించిన కుట్ర చివరకు కూలిపోయింది నిజం గెలిచింది అని అన్నారు. అబద్ధం ఓడిపోయింది,తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని వేదికగా చేసుకుని స్వామివారి ప్రసాదాన్ని ఆయుధంగా మార్చిన చంద్రబాబు నాటకం పూర్తిగా భగ్నమైంది అని అన్నారు. ఇంత నీచమైన రాజకీయాన్ని ఇంత అమానవీయమైన దుష్ప్రచారాన్ని రాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడూ చూడలేదు రాజకీయ స్వార్థం కోసం చంద్రబాబు కోట్లాది భక్తుల మనోభావాలతో ఆడుకున్నాడు ఈ దుర్మార్గపు కుట్రను తిరుమల వెంకన్న స్వామియే కూల్చేశాడు అని అన్నారు. తిరుమల ఆలయానికి లడ్డు ప్రసాదానికి ముఖ్యమంత్రి స్థానంలో ఉండి మరీ చంద్రబాబు ఘోర అపచారం చేసి చేసిన కారణంగా రాష్ట్రానికి ప్రజలకు ఎలాంటి నష్టం కష్టం రాకూడదని ఆ దేవున్ని ప్రార్థిస్తూ ఆపపరిహార పూజలు చేస్తాము అని అన్నారు. నిజాలు నిర్ధారించుకోకుండా తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేయడానికి చంద్రబాబు వెనకాడ లేదు తిరుమల ప్రతిష్ట రాష్ట్ర ప్రతిష్ట హిందూ మత గౌరవం కోట్లాది భక్తుల మనోభావాలు అన్నింటిని పనంగా పెట్టి చంద్రబాబు రాజకీయాలు చేశాడు ఈ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు ఈ అపరాధానికి చంద్రబాబు ఏ మూల్యం చెల్లిస్తాడు అని అన్నారు. నిజాలు బయటికి వచ్చిన ఈ సమయంలో ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. లేకపోతే ఈ పాపం జీవితాంతం వెంటాడుతుంది. నియోజకవర్గ ప్రజలందరికీ వైఎస్ఆర్సిపి స్పష్టమైన విజ్ఞప్తి రాజకీయాల కోసం చంద్రబాబు చివరకు దేవుని వదలడని తిరుమల లడ్డు వ్యవహారంలో రుజువైంది అని అన్నారు. ఇలాంటి కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండండి అబద్ధాల ప్రచార పట్ల జాగ్రత్తగా ఉండండి అని అన్నారు.

# ఆర్ టి సి జోనల్ చైర్మన్‌ను కలసిన బీజేపీ నాయకులు




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 31**

గిద్దలూరు బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు ఆర్ టి సి డిపోకు వచ్చిన ఆర్ టి సి జోనల్ చైర్మన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి కు స్వాగతం పలికి షాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జె వి నారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, పిడతల రమేష్ రెడ్డి సీనియర్ నాయకులు కె చంద్ర మోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాదుల్ల, మాజీ జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పురి శ్రీనివాసులు, రంగస్వామి దేవస్థానము బోర్డు మెంబెర్ కొప్పుల నరసింహులు, శివాపురం రవికుమార్, జిల్లా ఒ బి సి మోర్చా సభ్యులు నున్నా వీర చక్రం పాల్గొన్నారు . ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానము కు ప్రతి రోజు ఆర్ టి సి ప్రారంభించినందుకు,, ఆర్ టి సి డిపోకు అభివృద్ధి కి నిధులు రావడానికి కృషి చేసిన ఆర్ టి సి జోనల్ చైర్మన్ కు ఎం ఎల్ ఎ ముత్తుముళ్ల అశోక్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# అంబటి రాంబాబు... ఖబడ్దార్

--చంద్రబాబుపై ఇంత దారుణమైన వ్యాఖ్యలా ?

--తల పొగరు దిగేలా చేస్తాం

--అంబటి వ్యాఖ్యలపై టిడిపి శ్రేణుల సీరియస్

--కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో అంబటి దిష్టిబొమ్మ దగ్ధం





**కందుకూరు పెన్ పవర్, జనవరి 31:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి నేత అంబటి రాంబాబు వ్యాఖ్యలకు నిరసనగా కందుకూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు దిష్టిబొమ్మను పోస్ట్ ఆఫీస్ సెంటర్లో దగ్ధం చేశారు. అంబటి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లోనే అంబటి ఈ రకమైన వ్యాఖ్యలు చేశారని నాయకులు మండిపడ్డారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మల్లేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోనే సీనియర్ రాజకీయ నాయకుడు, ఎక్కువసార్లు ముఖ్యమంత్రిగా పరిపాలించిన నారా చంద్రబాబునాయుడు ని అంబటి రాంబాబు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. అంబటి ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని, తగినరీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వెంటనే రాంబాబుని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరూ గౌరవించే వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని, వైసీపీ నేతలు చేసిన తప్పును సమర్థిస్తూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు అన్నారు. వైసీపీ నేతలు తల తిక్కతో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని, అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి మధుబాబు, పోకూరి రాంబాబు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, సలాం, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, ముచ్చు శ్రీను, మహర్షి శ్రీను, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, కంసాని మయూరి, ఘట్టమనేని అఖిల, అశ్విని, చుండూరు శ్రీనివాసులు, ముచ్చు వేణు, ముప్పవరపు వేణు, మేడ మల్లికార్జున, భవనాశి వెంకటేశ్వర్లు, గుమ్మా శివ, నల్లూరి సూర్యనారాయణ, అతంటి శివకృష్ణ, మచ్చ మనోహర్, చల్ల మహేంద్ర, వార్డు అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




ఆంధ్రప్రదేశ్ యువ నాయకులు, కార్యకర్తల క్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్.

# రాజకీయ లబ్ధి కోసమే శ్రీవారి లడ్డూపై దుష్ప్రచారం - దద్దాల

-భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా కూటమి నేతలు కుట్రలు

-వెంకటేశ్వర స్వామి కూటమి ప్రభుత్వం నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలి

-కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

-వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు.





**పామూరు, పెన్ పవర్, జనవరి 31**

కేవలం రాజకీయ లబ్ధి కోసమే పరమ పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నీచ రాజకీయాలకు పాల్పడ్డారని వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ విమర్శించారు. భక్తుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా కూటమి నాయకులు తిరుమల లడ్డూపై విష ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, కూటమి ప్రభుత్వానికి, నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్నారు. శ్రీవారి లడ్డులో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ విచారణలో తేలడంతో వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణం గార్లపేట రోడ్డులో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూటమి నేతలు చేసిన పాపానికి పరిహారంగా శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు మంత్రోచ్చారణలతో వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రంతో మరియు పూలదండ వేసి ఘనంగా సన్మానించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దద్దాల నారాయణ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ పాపం ఎంత బలమైనది అయినా అంతిమ విజయం ధర్మానిదే అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా లడ్డు ప్రసాదంలో కొవ్వు కలిసిందంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేసి ప్రజలను మభ్యపెట్టారని మండిపడ్డారు. సనాతన ధర్మం పేరుతో మెట్లు కడిగిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏం చేస్తారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు తప్పొందని వెంకటేశ్వర స్వామిని వేడుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్, చింతగుంట్ల సాల్మన్ రాజ్,యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి,కల్లూరి రామిరెడ్డి, ఓకే రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,కటికల వెంకటరత్నం,తమ్మినేని సుజాత, మితికాల గురవయ్య,భువనగిరి వెంకటయ్య,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, రామనబోయిన శ్రీనివాసులు, దాసరి మురళి,అయిమొల్ల నాగమణి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పోలక సిద్ధారెడ్డి, షేక్ గయాజ్,సంగటి మహేంద్ర రెడ్డి, పలుకూరి భాస్కర్, యాళ్ల కృష్ణారెడ్డి, సానికొమ్ము తిరుపతి రెడ్డి,శ్యామల శివారెడ్డి, మార్తల వెంకటేశ్వర్లు,పైడాల మోహన్ రెడ్డి, గోబ్బిల్ల శ్రీనివాసులు, షేక్ రహీం,మెంబెర్ షరీఫ్, దాసరి మాల్యాద్రి,పాపబత్తిన నాగేశ్వరావు, బలసాని యహోశివ, పులి రవీంద్ర రెడ్డి, గాలి నాగేశ్వరావు, పెరికల వెంకటేశ్వర్లు,ఆంద్ర వెంకట్రావు,అత్యాల ఇసాక్,బచ్చు వెంగళారావు గుప్తా,దర్శి ఫణి కుమార్,రాచర్ల నరేష్ గుప్తా,దర్శి సుబ్రహ్మణ్యం, పాలువారి జగదీష్,గోడి నారాయణ రెడ్డి,డాక్టర్ షేక్ గౌస్, బత్తుల దేవరాజు,సంగు వెంకటేశ్వరర రెడ్డి,పరిమి వెంకట్రావు చౌదరి, గుదే యానాది చౌదరి,బక్కా భాగ్యరాజు,బక్కా జాన్సన్, దేవదానం, తోడేటి నాగేశ్వరావు షేక్ షన్ని, పాలూరి శ్రీనివాసులరెడ్డి,కస్తాల బాలాజీ,గంజి రవీంద్ర రెడ్డి, చిన్నిగారి కొండలరావు,పాలూరి కోటిరెడ్డి,అచ్చాల శ్రీనివాసుల రెడ్డి, మల్లెల నాగేంద్ర రెడ్డి,శీలంశివారెడ్డి, తొగిరి పిచ్చయ్య, వంకదారి రాజా,వరకుమార్, నరసింహ,మున్నా,షేక్ ఖాజా, నర్సింగ్ లక్ష్మయ్య, రవి, మహిళ నాయకురాలు మహేశ్వరీ, లక్ష్మీ, సుస్మిత, రేష్మ, షకీలా బేగం తదితరులు పాల్గొన్నారు.

# నలంద పబ్లిక్ రిలేషన్స్ యూత్ ఫెస్టివల్ - 2026



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 31**

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ), హైదరాబాద్ చాప్టర్, డా. బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల సహకారంతో బాగ్లింగంపల్లిలోని డా. బి.ఆర్. అంబేద్కర్ కళాశాలలో నలంద పబ్లిక్ రిలేషన్స్ యూత్ ఫెస్టివల్ -- 2026ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ కళాశాలల నుండి వచ్చిన జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగానికి చెందిన సుమారు 180 మంది విద్యార్థులు, అధ్యాపకులు, పీఆర్ఎస్ఐ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య వక్తగా పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు, డా. అజిత్ పాఠక్ ముఖ్య అతిథిగా హాజరై, సమాజంపై ప్రజా సంబంధాలు, ఆధునిక జర్నలిజం ప్రభావం -- నైతికత అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పబ్లిక్ రిలేషన్స్, జర్నలిజం రెండూ ఒకే వేదికపై అంటే సమాచార ప్రసారంపై ఆధారపడి ఉన్నాయని డా. పాఠక్ పేర్కొన్నారు. సత్యం, విలువలు, నైతిక కమ్యూనికేషన్ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, కృత్రిమ మేధస్సు (ఏఐ)ను జాగ్రత్తగా, అంతే బాధ్యతతో వినియోగించాల్సిన అవసరాన్ని ఆయన తన ప్రసంగంలో విద్యార్థును ఉద్దేశించి మాట్లాడారు. పీఆర్ఎస్ఐ మాజీ దక్షిణ ప్రాంత ఉపాధ్యక్షులు, నలంద ఫోరం కన్వీనర్ శ్రీ కృష్ణ బాజీ తన ప్రసంగంలో హైదరాబాద్ చాప్టర్ దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచి, 11 విద్యాసంస్థల్లో నలంద విద్యార్థుల ఫోరంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డా. యాదగిరి కంభంపాటి స్వాగత ప్రసంగంలో, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడానికి వచ్చిన డా. అజిత్ పాఠక్కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థుల మేలు కోసం పీఆర్ఎస్ఐ చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో హైదరాబాద్ చాప్టర్ సాధించిన విజయాలను వివరించారు. నలంద కార్యక్రమ లక్ష్యాలను వివరిస్తూ పీఆర్ఎస్ఐ మాజీ సెక్రటరీ జనరల్, 'పబ్లిక్ రిలేషన్స్ వాయిస్' సంపాదకులు వై. బాబ్జీ, విద్యాసంస్థల్లో విద్యార్థి ఫోరంల ఏర్పాటు ద్వారా మార్గనిర్దేశక వ్యవస్థను నిర్మించి, భవిష్యత్తు నాయకులను తయారు చేయాలనే ఉద్దేశాన్ని ప్రశంసించారు. హైదరాబాద్ చాప్టర్ మాజీ చైర్మన్, 'కార్పొరేట్స్ నుంచి స్కూల్స్కు పీఆర్' కార్యక్రమ కన్వీనర్ లయన్ కె. గోవింద్రాజ్, పాఠశాల స్థాయిలోనే నైతిక విలువలు, ఆదర్శాలను పిల్లలలో నాటాలనే డా. అజిత్ పాఠక్ దృక్పథాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చిన కళాశాల డైరెక్టర్ డా. యాదగిరి, డా. శేఖర్ మట్టా, ప్రిన్సిపాల్ గత సంవత్సరం విద్యార్థుల బూట్ క్యాంప్ నిర్వహణకు పీఆర్ఎస్ఐ నుండి లభించిన జాతీయ గుర్తింపుపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ చాప్టర్ ఏప్రిల్ 19న నిర్వహించనున్న 4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ప్రజా సంబంధాల కాన్ఫరెన్స్ బ్రోచర్ ను విడుదల చేశారు. పీఆర్ వాయిస్ అసోసియేట్ ఎడిటర్ పి. మోహన్ రావు, నలంద పీఆర్ఎస్ఐ విద్యార్థి ఫోరం సహ-కన్వీనర్ డా. ఫాతిమా సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ సభ్యులు వి. వి. భుజంగరావు, మధు వాకిటి, అలాగే వివిధ కళాశాలాల అధ్యాపకులు డా కృష్ణ కుమార్, డా పర్వీన్ సుల్తానా, డా పావని, శ్రేష్ఠ మొదలగు వారు పాల్గొన్నారు.




# అన్నదాత సుఖీభవ అంటున్న ప్రజలు





**పామూరు, పెన్ పవర్ జనవరి 31.**

పట్టణంలోని కందుకూర్ రోడ్డు పోలీస్ స్టేషన్ వద్ద రవణమ్మ మెమోరియల్ మల్లికార్జునరెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు యువసముద్రం ఫౌండేషన్ నెక్స్ జెన్ రోబోటిక్స్ వారి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం డాక్టర్ పి.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాము పరిసర ప్రాంత ప్రజలు, ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు ఆకలి తీర్చే వ్యక్తి నిజమైన దైవం దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని మండల పరిసర ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సంస్థ సభ్యులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.